
సాక్షి 24|7

విశాఖ సిటీ

సోమవారం 1-1-2018



అంకెలు కలపండి రంగులు వేయండి



నాన్నా చెప్పవా

గాల్లోంచి నీటిని వేరు చేయవచ్చా?



గాల్లో అనేక వాయువులతో పాటు నీటి ఆవిరి కూడా ఉంటుందన్న సంగతి మీకు తెలుసు కదా. గాలి లోని ఈ నీటి ఆవిరిని చల్లార్చి, వేరు చేయడం ద్వారా మనం మంచి తాగునీటిని పొందవచ్చు. ఈ సూత్రాన్ని ఆధారంగా చేసుకుని ''వాటర్ మిల్'' (జలయంత్రం) పేరుతో శాస్త్రజ్ఞులు ఈ మధ్యనే ఒక ప్రత్యేక పరికరాన్ని రూపొందించారు. వాటర్ ఫిల్టర్ లాగా చాలా సులభంగా వాడుకొనేందుకు వీలయ్యే ఈ సాధనం త్వరలోనే ప్రపంచమంతటా అందుబాటులోకి వస్తుందని అంటున్నారు. ఏ ప్రదేశంలో ఉంచినప్పటికీ అక్కడి గాలిని స్వీకరించి, అందులోని నీటి ఆవిరిని వేరుచేసి, దానిని చల్లార్చి నీరుగా మార్చి ఈ పరికరం మనకు అందిస్తుంది. ఎడారి ప్రాంతాలు, నీటికి కటకటగా వుండే ప్రాంతాల వారికి 'వాటర్‌మిల్' ఒక వరం లాంటిదే అనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే ఇప్పటికి కొన్ని వేల సంవత్సరాల కిందట మన భూగోళం మీద కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ తమ నీటి అవసరాలను తీర్చుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. క్రిమియా అనే ఎడారి ప్రాంతంలో నివసించే ప్రజలు దాదాపుగా ఒక పిరమిడ్ ఆకారంలో వుండే కట్టడాలను నిర్మించి వాటి సాయంతో మంచినీటిని ఉత్పత్తి చేసుకునే వారు.


సముద్రం నుంచి బయలుదేరి ఎడారి మీదుగా ప్రయాణించే గాలి కొన్ని ప్రత్యేకమైన ఏర్పాట్ల ద్వారా పిరమిడ్ (లాంటి కట్టడం) లోకి వెళ్లేది. ఆ వేడిగాలి పిరమిడ్‌లోకి వెళ్లగానే దాని లోపలి గోడలకు తగిలి చల్లబడేది. ఇందుకు అనువుగా ఆ కట్టడం లోపలి గోడల్లో లెక్కలేనన్ని రంధ్రాలు, చిన్న చిన్న సొరంగ మార్గాలు వుండేవి. ఇలా సముద్రపు గాలి చల్లబడగానే అందులోని నీటి ఆవిరి చిన్న చిన్న తుంపరల్లాగా పిరమిడ్ గోడలకు అంటుకొనేది. ఈ ప్రక్రియ మళ్లీ మళ్లీ జరుగుతూ వుండడంతో చిన్న చిన్న నీటి తుంపరలు క్రమేణా పెద్ద చుక్కలుగా మారి, రాతి కట్టడం గోడల వెంబడి జారి కిందికి చేరుకునేవి. ఆ విధంగా కట్టడం కింది భాగంలో పెద్ద మొత్తంలోనే నీరు సేకరించబడేది. పురాతత్వ శాస్త్రజ్ఞులు జరిపిన తవ్వకాలలో ఇలాంటి కట్టడాలు బయట పడినప్పుడు వారి తెలివితేటలకు నిజంగానే అందరూ ముక్కుమీద వేలేసుకున్నారు.




పక్కన రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

లెక్కించండి

కింది బొమ్మలో ఎన్ని త్రికోణాలు ఉన్నాయో లెక్కించండి



కింద ఇచ్చిన ఆవు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



పక్కన ఉన్న ఆరు నీడలలో కింద రంగులలో ఉన్న బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి




త్రికోణాలు: 28

- ఊరంతా ఆనంద తరంగాలు
- శుభాకాంక్షలు.. స్నేహ సందేశాలు
- కేరింతలు.. తుళ్లింతలు
- అంబరాన్నంటిన న్యూ ఇయర్ వేడుకలు

దిల్ ఖుష్
కొత్త పండగ వచ్చేసిందోచ్

సాక్షి 24|7
విశాఖ సిటీ
సోమవారం 1-1-2018

-7, 8, 9 పేజీల్లో


ఫొటోలు: ఐస్సు ద్వారకానాథ్..

నయా జోష్

అల్లిపురం(విశాఖ దక్షిణ): నూతన సంవత్సరానికి నగరం ఘన స్వాగతం పలికింది. గతించిన సంవత్సరంలో జ్ఞాపకాలను హృదయాంతరాలలో నిక్షిప్తం చేసుకొని 2017కు వీడ్కోలు పలికింది. కోటి ఆశలతో కొత్త సంవత్సరాన్ని స్వాగతించింది. ఈ సందర్భంగా సంబరాలు అంబరాన్ని తాకాయి. యువకులు ద్విచక్రవాహనాలతో రోడ్లపై కేరింతలు కొడుతూ ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పకున్నారు. 'హ్యాపీ న్యూ ఇయర్' అంటూ అర్ధరాత్రి కేరింతలు కొట్టారు. సరిగ్గా రాత్రి 12 గంటలకు ఒక్కసారిగా అంతా వీధుల్లోకి వచ్చి శుభాకాంక్షలు చెప్పకుంటూ.. వేడుకలు చేసుకుంటూ హోరెత్తించారు. ఆదివారం సాయంత్రం నుంచే వీధుల్లో మహిళలు కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ రంగవల్లులు తీర్చిదిద్దడంలో బిజీ బిజీగా గడిపారు. కేక్‌లను కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వివిధ హోటళ్లలో నూతన సంవత్సర వేడుకలను నేత్రపర్వంగా నిర్వహించారు. ఆటపాటలతో హోరెత్తించారు. సాంస్కృతిక కార్యక్రమాలతో హుషారెత్తించారు. పలుచోట్ల ఆధ్యాత్మిక కార్యక్రమాలతో నూతన సంవత్సరాన్ని ఆహ్వానించారు. చర్చిలు, దేవాలయాలు, ప్రార్థనా మందిరాల్లో ఆదివారం అర్ధరాత్రి వరకు ప్రత్యేక ప్రార్థనలు, పూజలు నిర్వహించారు. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ఎక్కడికక్కడ బందోబస్తు ఏర్పాటు చేశారు.

మస్తుగా మందు!

- అదనంగా రూ.15 కోట్ల మద్యం
- సిద్ధం చేసిన ఎక్సైజ్ అధికారులు



-3లో



వివాదాస్పద భూముల్లో నిర్మాణాలు వద్దు

- గీతం యూనివర్సిటీకి హైకోర్టు ఆదేశం
- రెవెన్యూ శాఖ, విశాఖ కలెక్టర్‌కు నోటీసులు
- తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకూ నిర్మాణాలు వద్దన్న కోర్టు

విశాఖ లీగల్: వివాదాస్పద భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని ఉమ్మడి రాష్ట్రాల హైకోర్టు విశాఖలోని గీతం విశ్వవిద్యాలయం యాజమాన్యాన్ని ఆదేశించింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎంఎస్ రామచంద్రరావు ఇటీవల మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. విశాఖ రూరల్ చినగదిలి మండలం ఎండాడ గ్రామంలో 24.51 ఎకరాల భూమిని ఆక్రమించి చుట్టూ గోడ కట్టి లోపల నిర్మాణాలు చేపట్టాలనుకున్న గీతం యాజమాన్యం ప్రయత్నానికి హైకోర్టు అడ్డుకట్ట వేసింది. భూముల ఆక్రమణపై సిద్ధిరెడ్డి చింతల్లి దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన కోర్టు తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకూ ఎలాంటి నిర్మాణాలు కొనసాగించవద్దని ఆదేశించింది. భూములపై వివరణ ఇవ్వాలని రాష్ట్ర రెవెన్యూ విభాగం, విశాఖ జిల్లా కలెక్టర్, చినగదిలి తహసీల్దార్, గీతం యాజమాన్యాలకు నోటీసులు జారీ చేశారు.

మా భూమిని ఆక్రమించారు..

విజయనగరంలోని కొత్త అగ్రహారానికి చెందిన ఫిర్యాదిదారు సిద్ధిరెడ్డి చింతల్లి.. ఎండాడలోని సర్వే నంబర్ 15/1, 15/2, 15/3, 15/4, 15/5లో ఉన్న 24.51 ఎకరాల భూమి తనది అని వాదిస్తున్నారు. భూము విషయంలో విశాఖ జిల్లా కోర్టులో ఇప్పటికే కేసు పెండింగ్‌లో ఉంది. ఈ భూమి తమకు ప్రభుత్వం కేటాయించిందని గీతం యాజమాన్యం చెబుతోంది. ఈ వివాదానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, చినగదిలి తహసీల్దార్ ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. ఈ అంశాలను పిటిషనర్ హైకోర్టుకు వివరించారు. ప్రభుత్వ న్యాయవాది తమ వాదనలు వినిపిస్తూ ఆ భూములు ప్రైవేట్‌వి కాదన్నారు. అయితే ప్రభుత్వ భూములని చెప్పడానికి తగిన ఆధారాలు చూపకపోవడంతో కోర్టు పైఆదేశాలు ఇచ్చింది.



గ్రీవెన్స్‌సెల్ రద్దు

బీచ్‌రోడ్డు(విశాఖ తూర్పు): ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ సెల్ (ప్రజావాణి), డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాలను ఈ వారం రద్దు చేస్తున్నట్లు జిల్లా రెవిన్యూ అధికారి చంద్రశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా ఈ కార్యక్రమాలను రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి అర్జీలు అందించేందుకు కలెక్టరేట్‌కు రావద్దని సూచించారు.













మస్తుగా మందు!

- అదనంగా రూ.15 కోట్ల మద్యం
- సిద్ధం చేసిన ఎక్సైజ్ అధికారులు

సాక్షి, విశాఖపట్నం: ఆంగ్ల నూతన సంవత్సరాది మన సంస్కృతి కాదు.. ఆలయాల్లో ఎలాంటి వేడుక జరపరాదని ఒక పక్క ఉత్తర్వులిచ్చిన ప్రభుత్వం.. మరోపక్క మద్యం విక్రయ వేళలను పొడిగించి మస్తుగా తాగమంటోంది. సంవత్సరం ఆఖరు, కొత్త సంవత్సరం ఆగమనం.. ఈ రెండూ మందు బాబులకు బాగా కిక్కిస్తాయి. స్నేహితులతో కలిసి మజా చేయడానికి ఉవ్విళ్లూరుతారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఎక్సైజ్ అధికారులు అదనపు మద్యాన్ని అందుబాటులో ఉంచారు. ఈ ఏడాది జిల్లా, నగరవ్యాప్తంగా దాదాపు రూ.15 కోట్ల విలువైన మద్యాన్ని అదనంగా సిద్ధం చేసినట్టు సమాచారం. వీటిని సంబంధిత మద్యం దుకాణాల నిర్వాహకులు నాలుగైదు రోజుల ముందుగానే పెద్దమొత్తంలో కొనుగోలు చేసుకుపోయారు. నగరంలో 154 మద్యం షాపులు, 14 స్టార్‌హోటళ్లు, 114 బార్లు ఉన్నాయి. ఉదాహరణకు నగరంలో లిక్కర్ అమ్మకాలనే చూసుకుంటే రోజుకు సాధారణ రోజుల్లో 2,500 నుంచి 3,000 వరకు మద్యం కేస్‌లు, 1500 కేసుల బీర్లు అమ్ముడవుతాయి. కానీ కొత్త సంవత్సర వేడుకలను పురస్కరించుకుని రెండు మూడు రెట్ల అధికంగా దుకాణదార్లు కొనుగోలు చేసుకువెళ్లినట్టు ఓ ఎక్సైజ్ ఉన్నతాధికారి 'సాక్షి'కి చెప్పారు. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది లిక్కర్ ఇండెంట్లు 23 శాతం, బీర్లపై 19 శాతం వృద్ధి ఉన్నట్టు తెలిపారు. డిసెంబర్ 31 వరకు ఆగకుండా మూడు, నాలుగు రోజుల ముందుగానే భారీగా అమ్మకాలు పెరిగినట్టు లిక్కర్ వ్యాపారులు చెప్పారు. ఇలా గడచిన రెండు రోజుల్లోనే నగరంలో రూ.10 కోట్ల విలువ చేసే మద్యం అమ్మకాలు జరిగినట్టు అంచనా. ఉదాహరణకు డిసెంబర్ 29న 7,055 కేస్‌ల మద్యం, 6,381 కేస్‌ల బీర్లు, డిసెంబర్ 30న 6,535 కేస్‌ల మద్యం, 4,789 కేస్‌ల బీరు అమ్ముడయింది. ఇలా 31, జనవరి 1 తేదీల్లో ఇటు నగరంలోనూ, అటు జిల్లాలోనూ రూ.15 కోట్ల విలువైన మద్యాన్ని గుటకాయ స్వాహా చేస్తారని అంచనా వేస్తున్నారు. అయితే మద్యం అమ్మకాలు గత ఏడాదికంటే ఆశించిన స్థాయిలో పెరగలేదని మరో ఎక్సైజ్ ఉన్నతాధికారి చెప్పారు.

15న బౌద్ధ మేళా

పెదవాల్తేరు (విశాఖ తూర్పు): బౌద్ధ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో అనకాపల్లిలోని బొజ్జన్నకొండపై జనవరి 15వ తేదీన బౌద్ధమేళా జరుగుతుందని సమాఖ్య ప్రధాన కార్యదర్శి బోర వేణుగోపాల్ గౌతం తెలిపారు. ఈ సందర్భంగా బౌద్ధ పతాకావిష్కరణ, భగవాన్ బుద్ధుని చరిత్ర పుస్తకం ఆవిష్కరణ, సాహిత్య పుస్తకాల విక్రయాలు, ప్రదర్శన, కొత్త క్యాలెండర్ ఆవిష్కరణ, బుద్ధ వందనం, పూజలు, ప్రార్థనలు జరుగుతాయన్నారు.

స్టీల్‌ప్లాంట్ రికార్డు అమ్మకాలు



ఉక్కునగరం(గాజువాక): విశాఖ స్టీల్‌ప్లాంట్ డిసెంబర్ నెలలో రూ.2 వేల కోట్లు అమ్మకాలు చేసి రికార్డు నమోదు చేసింది. 2017–18 వార్షిక సంవత్సరం మొదటి, రెండు త్రైమాసికంలో ఒడిదొడుకులు ఎదుర్కొన్న స్టీల్‌ప్లాంట్ మూడో త్రైమాసికంలో గణనీయ ప్రగతి సాధించింది. నవంబర్‌లో సుమారు రూ.1640 కోట్లు అమ్మకాలు చేయగా డిసెంబర్ 31 నాటికి గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.2 వేల కోట్లు అమ్మకాలు చేసి రికార్డు సాధించింది. స్టీల్‌ప్లాంట్ అమ్మకాల్లో రికార్డు నమోదు చేయడం పట్ల ఉక్కు కార్మిక నాయకులు పాడి త్రినాధరావు, సీ ప్రధాన కార్యదర్శి కాటం ఎస్.ఎస్.చంద్రరావు హర్షం ప్రకటించారు.


నూతన సంవత్సర శుభాకాంక్షలు
నిరంతరం ప్రజా శ్రేయస్సుకోసం పరితపిస్తూ, భీమిలి అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న సేవాతత్పరుడు, ప్రజానాయకుడు, చిరుమందహాసి, వైఎస్సార్ సీపీ భీమిలి పట్టణ కన్వీనర్ శ్రీ అక్కరమాని వెంకటరావు గారికి భీమిలి సమన్వయ కర్త శ్రీమతి అక్కరమాని విజయనిర్మల గారికి మరియు వైఎస్సార్ సీపీ నాయకులకు, కార్యకర్తలకు, మహిళలకు, భీమిలి పురప్రజలు యావన్మందికి ఇవియే మా హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు.
కాకర్లపూడి సీతారామరాజు
సర్పంచ్ - రామవరం
గండ్రెడ్డి శ్రీనివాస్
సర్పంచ్ - గండిగుండం
2018
కొయ్య బంగారుతల్లి
సర్పంచ - మూలకుద్దు
జోగ దాలమ్మ
సర్పంచ - భీమందొరపాలెం
మద్దిల వెంకటరమణ
సర్పంచ - షింగనబంద
కట్టమూరి స్వామినాయుడు
సర్పంచ - కోలవానిపాలెం
పాసి తాతబ్బాయి
సర్పంచ్ - జె.వి అగ్రహారం
దుంప నాగమణి
ఎం.పి.టి.సి - తాటితూరు
కందివలస రమణ
ఎం.పి.టి.సి - చిప్పాడ
చెల్లూరి పైడప్పడు
మజ్జివలస పి.ఎ.సి.ఎస్. అధ్యక్షులు
డి. ఉమాదేవి
సర్పంచ్ అమనాం
శ్రీ అక్కరమాని వెంకటరావు గారు
YSRCP భీమిలి పట్టణ కన్వీనర్
శ్రీమతి అక్కరమాని విజయనిర్మల గారు
YSRCP సమన్వయకర్త, భీమిలి నియోజకవర్గం
Ex. చైర్‌పర్సన్, భీమిలి మున్సిపాలిటీ
కాద సూర్యనారాయణ
సర్పంచ - నారాయణరాజు పేట
తుపాకుల ఆదిలక్ష్మి
సర్పంచ్ - మజ్జివలస
చందక బంగారునాయుడు
మాజీ సర్పంచ్ ఆనందపురం
ఉండబట్ల రాంబాబు (U.R.B.)
పద్మనాభం మండలం
YSRCP కార్యదర్శి
ఆర్.ఎస్. దేముడు బాబు
పద్మనాభం నాయకులు
సుంకర బంగారప్పడు
పద్మనాభం నాయకులు
జి.వి.రమణ
మాజీ కౌన్సిలర్, భీమిలి
యర్ర కన్నారావు
Ex. సర్పంచ్, ఆనందపురం మండలం
షినగం అప్పలరాజు
ఎంపీటీసీ - గిడిజాల
చందక శ్రీను
సర్పంచ్, పద్మనాభం
మజ్జి రమణమ్మ
ఎం.పి.టి.సి - మజ్జిపేట
మొకర సూర్యాకాంతం
మజ్జివలస, ఎం.పి.టి.సి
నిఖిత మహేష్
సియాద్రి పరదేష్
MPTC కుమారం, Ex సర్పంచ్ ఆనందపురం
చిల్ల గణేష్‌రెడ్డి
YSRCP జిల్లా కార్యదర్శి
జీరు శ్రీనివాసరెడ్డి
YSRCP నాయకుడు
జీరు చినరమణరెడ్డి
YSRCP జిల్లా నాయకుడు
చిప్పాడ వెంకటేష్
చిల్ల సూర్యనారాయణరెడ్డి
వైఎస్ఆర్‌సీపీ నాయకులు, భీమిలి
గుడివాడ అప్పలరాజుసి
ఎస్సీ సెల్ అధ్యక్షులు, భీమిలి
చవితిని లక్ష్మణరావు
PACS వైస్ ప్రెసిడెంట్, ఆనందపురం మండలం
ఒమ్మి దేవుడు
వైఎస్సార్ సీపీ నాయకులు, భీమందొరపాలెం, ఆనందపురం మం.
అక్కరమాని నారాయణరావు
సంగివలస
దుక్క కృష్ణ యాదవ్
సెక్రటరీ సిటిజన్ వెల్ఫేర్ అసోషియేషన్
నమ్మిరాజు
వైఎస్సార్‌సీపీ నాయకులు
కోడిబోయిన వరహాలు
కాపులుప్పాడ
కోన రమణ
రేవిడిగ్రామం
ఎన్.శివరామకృష్ణ
దుంప సాయిరెడ్డి
మరుపల్లి అమరనాద్
మత్స్యకారి నాయకుడు, మంగమారిపేట
ఎస్. శివారెడ్డి
YSRCP సీనియర్ నాయకులు
ఎన్.సూరిబాబు
కరకాని అప్పలరాజు
అనీట్స్, తగరపువలస
జామి అప్పలరాజు
YSRCP ప్రధాన కార్యదర్శి, భీమిలి మండలం
నక్కెళ్ళ గోపి
నమ్మి అర్జున్
గాడిజాల పంచాయితీ, ఆనందపురం మండలం
నమ్మి ఎర్రినాయుడు
గాడిజాల పంచాయితీ, ఆనందపురం మండలం
షినగం శ్రీను
YSRCPనాయకులు, ఆనందపురం మం.
మండే మహేష్
వై.ఎస్.ఆర్.సి.పి. S.C.సెల్ అధ్యక్షులు
4వ వార్డు, విశాఖపట్నం
బొట్టా అప్పలరాజు
వై.ఎస్.ఆర్.సి.పి. B.C.సెల్ అధ్యక్షులు
4వ వార్డు, విశాఖపట్నం
భరణి రోహిత్
వై.ఎస్.ఆర్.సి.పి. విద్యార్థి విభాగం అధ్యక్షులు
4వ వార్డు, విశాఖపట్నం
పెంటకోట శివ
My Friends Charitable Trust
Emergency Blood Bank
4వ వార్డు, విశాఖపట్నం
జీరు వేణుగోపాల్
ఎం. వెంకటరావు
కొయ్య రాంబాబు
ఎన్.గోవింద్
వి.అప్పలరాజు
పి.శ్రీను
ఎన్.అప్పారావు
జి.ఎ.రాజు
ఎస్.వెంకి
ఇట్లు
భీమిలి నియోజకవర్గ
వై.ఎస్.ఆర్.సి.పి కార్యకర్తలు, అభిమానులు

ఆహా ఏమి రుచి..

సరస్‌లో నోరూరిస్తున్న సంప్రదాయ వంటకాలు

ఏయూక్యాంపస్(విశాఖ తూర్పు): జిహ్వాచాపల్యం ఉన్నవారికి అమితానందం కలిగిస్తోంది. విభిన్న రుచులను చవిచూసే వారికి వేదికగా నిలుస్తోంది. ఆరోగ్యాన్ని సంరక్షిస్తూ, నోటికి మంచి రుచిని అందించే ఆహార పదార్థాలకు చిరునామాగా మారుతోంది సరస్ డ్వాక్రా బజార్. ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జరుగుతున్న ఎగ్జిబిషన్‌లో ఆహార పదార్థాలు.. ఆహా ఏమి రుచి.. తినరా మైమరచి అంటూ ఆహ్వానిస్తున్నాయి.


బొంగు చికెన్ తయారు చేస్తున్న గిరిజన మహిళ

నోరూరించే.. బొంగు చికెన్


నిప్పులపై కాల్చుతున్న చికెన్‌తో నింపిన వెదురు బొంగులు

గిరిజన వంటకంగా ఖండాంతర ఖ్యాతి గాంచిన బొంగు చికెన్ ఇక్కడ లభిస్తోంది. చాపరాయి నుంచి వచ్చిన గిరిజన మహిళ బుజ్జి తన కుటుంబ సభ్యులతో కలసి విశాఖవాసులకు బొంగు చికెన్‌ను వండి అందిస్తోంది. చికెన్‌కు ఉప్పు, కారం, మసాల, పసుపు, ఉల్లిపాయలు, ధనియాలు పొడి, అల్లం, వెల్లుల్లి ముద్ద, కొత్తిమీర వేసి వెదురు బొంగులో నిప్పులపై కాల్చుతారు. చికెన్ ఉడికించడానికి నూనె, నీరు వంటివి వినియోగించరు. వెదురులో ఉండే తేమతో చికెన్ ఉడికి ఒక కొత్త రుచిని సంతరించుకుంటుంది. దీనికి మంచి డిమాండ్ ఉంది. ప్రస్తుతం ఇక్కడ కేజీ చికెన్ రూ.500, అరకేజీ రూ.250, పావుకేజి రూ.130కి విక్రయిస్తున్నారు.

నాన్‌వెజ్ పచ్చళ్లపై ఆసక్తి


వెజ్, నాన్‌వెజ్ పచ్చళ్లు

ఆవకాయ, గోంగూర, అల్లం, టమాట వంటి పచ్చళ్లు నిత్యం చూస్తాం.. తింటాం. సరస్ డ్వాక్రా బజార్‌లో భీమవరం, ప్రకాశం జిల్లా సింగరాయ కొండ నుంచి వచ్చిన మహిళలు నాన్‌వెజ్ పచ్చళ్లను విక్రయిస్తున్నారు. చేప, చికెన్, పీతలు, రొయ్యలు పచ్చళ్ల విక్రయాలు జరుపుతున్నారు. నగరవాసులు వీటిని కొనుగోలు చేయడానికి ఆసక్తి కనబరుస్తున్నారని భీమవరానికి చెందిన సంతోషి తెలిపారు. వెజ్ పచ్చళ్లు కేజీ రూ.180 నుంచి రూ.200 వరకు ఉండగా.. నాన్‌వెజ్ పచ్చళ్లు రూ.800 నుంచి రూ.1000 వరకు విక్రయిస్తున్నారు. నాటుకోడితో పెట్టిన పచ్చళ్లు సైతం ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. రొయ్యలు, చింతకాయ, వెల్లుల్లి, ధనియాలు, జీలకర్ర, ఎండుమిచ్చితో తయారు చేసిన రొయ్యల కారం సైతం సరస్‌లో లభిస్తుందని ప్రకాశం జిల్లాకు చెందిన వసుంధర తెలిపారు.

స్వయం సంవృద్ధి సాధించాలి



పాశ్చాత్య నృత్య ప్రదర్శన


స్టాళ్లను సందర్శిస్తున్న హాస్యనటుడు గౌతంరాజు

ప్రతి వ్యక్తి వ్యాపారవేత్తగా ఎదగాలని ఎమ్మెల్సీ పి.వి.ఎన్.మాధవ్ ఆకాంక్షించారు. ఆదివారం సాయంత్రం ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న అఖిల భారత డ్వాక్రా బజార్‌ను ఆయన సందర్శించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన స్టాళ్లలో ఉత్పత్తులను తిలకించారు. నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తున్న డ్వాక్రా సభ్యులు ఆయన అభినందించారు. సరస్ డ్వాక్రా బజార్‌ను సినీ హాస్యనటుడు గౌతం రాజు సందర్శించారు. ఇక్కడి వేదికపై ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

రేగి ఒడియాలు.. తాటి తాండ్ర..


గోదావరి రుచులు

గోదావరి జిల్లాల ప్రత్యేకతను నిలిపే రేగి పండు ఒడియాలు, తాటి, మామిడి తాండ్ర, పూతరేకులు, సున్నుండలను ప్రత్యేక స్టాళ్ల ఏర్పాటు చేసి విక్రయిస్తున్నారు. జీడిలు, సోంపాపిడి, నారింజ మిఠాయిలు సైతం ఇక్కడ విక్రయాలు జరుపుతున్నామని కాకినాడకు చెందిన వీరలక్ష్మి తెలిపారు. రాగిపిండి ఒడియాలు, అప్పడాలు, ఓట్స్ అప్పడాలు, కంది పొడితో చేసిన అప్పడారు, బియ్యం పిండి, పాలకూర కలిపి చేసిన వడియాలు విక్రయిస్తున్నట్టు ఒంగోలుకు చెందిన సునీత తెలిపారు.

ఆరోగ్యానికి బీట్‌రూట్ మురుకులు


వెచ్ రుచుల మురుకులు

పిల్లలకు రుచిని అందిస్తూ, ఆరోగ్యాన్ని పంచే మురుకులను నిడదవోలుకు చెందిన సూర్యకుమారి విక్రయిస్తున్నారు. రాగులు, ఓట్స్, కాకర, బీట్‌రూట్, కరివేపాకు, టమాట, ఉల్లి, అల్లం కలిపి తయారు చేసిన మురుకులను ప్రత్యేకంగా విక్రయిస్తున్నారు. దేశ వ్యాప్తంగా జరిగే సరస్ ప్రదర్శనల్లో తమ స్టాళ్లను ప్రతి సంవత్సరం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

జొన్న, రాగి సేమియా..


రాగి, జొన్న సేమియా

జొన్న, రాగులతో చేసిన సేమియా, రాగి పిండి ఒడియాలు, రాగి, జొన్న బిస్కెట్లు, కొర్ర, సామ, ఊద, గంటి, జొన్నలు, చోళ్లు, దంపుడు బియ్యం(బ్రౌన్ రైస్), ఆర్గానిక్ బెల్లం, పెసలు, తృణధాన్యాల పొడులను కొత్తవలసకు చెందిన ఆరోగ్య మిల్లెట్స్ సంస్థ విక్రయిస్తోంది.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



పీఆర్‌టీయూ కొత్త సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావు

పెదవాల్తేరు(విశాఖ తూర్పు): పంచాయతీరాజ్ టీచర్స్ యూనియన్(పీఆర్‌టీయూ) 2018 క్యాలెండర్‌ను ఆదివారం ఎంవీపీ కాలనీలోని విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మంత్రికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడు, యూనియన్ జిల్లా అధ్యక్షుడు బి.కాశీవిశ్వేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి డి.జి.నాథ్ పాల్గొన్నారు.

ఎస్టీయూ డైరీ ఆవిష్కరణ

ఆరిలోవ(విశాఖ తూర్పు): స్టేట్ టీచర్స్ యూనియన్(ఎస్టీయూ) 2018 సంవత్సరం డైరీ, ఉపాధ్యాయ జీవో బుక్, క్యాలెండరు ఆవిష్కరణ కార్యక్రమం నగరంలో క్వీన్‌మేరీ హైస్కూల్‌లో జరిగింది. వీటిని డీఈవో బి.లింగేశ్వరరెడ్డి ఆవిష్కరించి యూనియన్ నాయకులను అభినందించారు. కార్యక్రమంలో పెందుర్తి, చినగదిలి ఎంఈవో సాంబశివరావు, రాష్ట్ర కౌన్సిలర్ ఎం.వి.కృష్ణకుమార్, జనరల్ సెక్రటరీ ఇ.పైడిరాజు, సభ్యుడు అనందరెడ్డి పాల్గొన్నారు.

ఇంటక్ ఫీల్డ్ అసిస్టెంట్స్ కో–ఆర్డినేటర్‌గా వరహాలరాజు



వరహాలరాజును అభినందిస్తున్న ఇంటక్ నాయకులు మంత్రి రాజశేఖర్, డాక్టర్ కె.ఎస్.మోహన్‌కుమార్ తదితరులు

డాబాగార్డెన్స్(విశాఖ దక్షిణ): ఇంటక్ ఫీల్డ్ అసిస్టెంట్స్ కో–ఆర్డినేటర్‌గా వరహాలరాజు నియమితులయ్యారు. ఇంటక్ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టారు. ఈ సందర్భంగా వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం విలేకరుల సమావేశంలో వరహాలరాజు మాట్లాడుతూ ఇంటక్ ఇప్పటి వరకు సంఘటిత, అసంఘటిత కార్మికుల కోసం పోరాడిందని.. ఇక నుంచి వ్యవసాయ కార్మికుల తరపున కూడా పోరాడుతుందని చెప్పారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి జిల్లాల ఇంటక్ ఫీల్డ్ అసిస్టెంట్స్ కో–ఆర్డినేటర్‌గా తనను నియమించినందుకు సంజీవరెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కారణాలతో తొలగించిన ఫీల్డ్ అసిస్టెంట్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, నెలకు రూ.18వేలు జీతం ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం, మెడికల్ అలవెన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. వరహాలరాజును ఇంటక్ జిల్లా అధ్యక్షుడు మంత్రి రాజశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కె.ఎస్.మోహన్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి భోగవిల్లి నాగభూషణం, ఇంటక్ చీఫ్ వైస్‌ప్రెసిడెంట్ గడసాల అప్పారావు, ఫీల్డ్ అసిస్టెంట్స్ విశాఖ జిల్లా అధ్యక్షుడు గంధూళి సురేష్ పాల్గొన్నారు.


'ఆ ఘటనలో ఆలయ సిబ్బంది తప్పులేదు'

కనకమహాలక్ష్మి ఆలయ ఈవో జ్యోతిమాధవి


కార్యనిర్వహణాధికారి జ్యోతిమాధవి

పాతపోస్టాఫీసు(విశాఖ దక్షిణ): ఆలయ సిబ్బంది తమపై దౌర్జన్యానికి దిగారని ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో హేమవర్ధిని అనే భక్తురాలు ఇచ్చిన ఫిర్యాదులో నిజాలు కప్పిపుచ్చారని కనకమహాలక్ష్మి దేవస్థానం ఈవో జ్యోతిమాధవి తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను ఆమె ఆదివారం వెల్లడించారు. శనివారం మధ్యాహ్నం వానపల్లి హేమవర్ధిని తన కుటుంబ సభ్యులతో కలసి అమ్మవారి దర్శనానికి వచ్చి గర్భాలయంలో ఎక్కువ సమయం ఉండిపోవడంతో వెనక ఉన్న భక్తులు ఆలయ సిబ్బందిని తొందర పెట్టారన్నారు. దీంతో విధి నిర్వహణలో ఉన్న ఉపేంద్ర అనే ఉద్యోగి.. త్వరగా బయటకు రావాలని సూచించినా రాకపోవడంతో హేమవర్ధినిని, ఆమె అత్తని చెయ్యిపట్టుకుని బయటకు పంపే ప్రయత్నం చేశారని చెప్పారు. దీంతో హేమవర్ధిని అత్త.. ఉపేంద్రను పిడిగుద్దులు గుద్ది దూషించారన్నారు. ఇంతలో ఆమె కుమారుడు కూడా గర్భాలయం లోపలి నుంచి వచ్చి ఉపేంద్రపై దాడికి ప్రయత్నించగా అక్కడున్న సిబ్బంది అడ్డుకున్నారని వివరించారు. ఈ దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయని ఈవో చెప్పారు. యథార్థ ఘటనను కప్పిపుచ్చి వానపల్లి హేమవర్ధిని కుటుంబం వక్రీకరించి ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు తప్పుడు సమాచారాన్ని పత్రికలకు ఇచ్చారని ఆరోపించారు.







నగరంలో స్పెషల్ డ్రైవ్

విశాఖ క్రైం: నగరంలోని 35 కూడళ్లలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, మద్యం సేవించిన 321 మంది వాహన చోదకులపై కేసులు నమోదు చేశారు. మరికొన్ని వాహనాలను సీజ్ చేసినట్టు ట్రాఫిక్ ఏసీపీ కె. ప్రభాకర్ తెలిపారు. సైలెన్సర్లు తీసీ హారన్స్ అదే పనిగా మోగిస్తూ శబ్దకాలుష్యం సృష్టించిన 150 వాహనాలను సీజ్ చేసినట్టు చెప్పారు.


వాహనదారులను తనిఖీ చేస్తున్న పోలీసులు

రికార్డుల పరిశీలన : నాల్గవపట్టణ పోలీస్‌స్టేషన్‌లో పాత కేసులకు సంబంధించిన రికార్డులను ఏసీపీ నర్సింహమూర్తి ఆదివారం పరిశీలించారు. న్యూ ఇయర్ సందర్భంగా అన్ని చోట్ల పూర్తి స్థాయి భద్రత ఏర్పాటు చేసినట్టు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐ సత్యనారాయణ, ఎస్ఐలు రాము, సురేష్, ఎర్రాజీ సిబ్బంది పాల్గొన్నారు.

కేసుల నమోదు

ఆరిలోవ(విశాఖ తూర్పు): ఆరిలోవ ప్రాంతంలో ముందుబాబులకు పోలీసులు ఝలక్ ఇచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా డిశంబరు 31న రాత్రి మద్యం సేవించి వాహనాలు నడుపుతారని, దానివల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని భావించిన పోలీసులు ముందు జాగ్రత చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా మధురవాడ ట్రాపిక్ విభాగం ఏసీపీ కృష్ణ వర్మ ఆధ్వర్యంలో ట్రాపిక్ సీఐ పి.వి రమణ, ఎస్ఐలు సురేష్, సన్యాసిరావు, ప్రభాకర్, జ్యోతి, కానిస్టేబుళ్లు ఆరు బృందాలుగా విడిపోయి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. జాతీయ రహదారిపై ఎండాడ, జూపార్కు, హనుమంతవాక వద్ద, బీఆర్‌టీఎస్‌పై పెదగదిలి, బీచ్ రోడ్డులో జోడుగుళ్లపాలెంతో పాటు ఆదర్శనగర్‌లో పాయింట్లగా ఏర్పాటుచేసుకొని పోలీసులు మందుబాబులను పట్టుకొన్నారు. కార్లు, ఆటోలు, బైక్‌లు ఆపి మద్యం పరీక్షలు చేశారు. అన్ని పాయింట్లలోను సుమారు 100కుపైగా మద్యం తాగినడిపిన కేసులు నమోదుచేశారు. దీంతో ఏ దారిన వెళ్లినా పోలీసులు పట్టుకొంటున్నారనే భయంతో ఎక్కువమంది యువకులు మద్యం తాగి బైక్‌లు, కార్లు నడపడం తగ్గించేశారు. నడిపినవారు పోలీసులకు చిక్కారు.









కోటి ఆశలతో..

బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు): కోటి ఆశలు..కొత్త కాంతులు.. కొంగొత్త ఆలోచనలు.. మోసుకొస్తోంది 2018. కొత్త ఏడాదిలోనైనా ఆశించిన విజయాలు అందుకోవాలని..అభివృద్ధిలో జిల్లా వాయువేగంతో పరుగు పెట్టాలని విశాఖ జిల్లా వాసులు ఆశలమోసులతో ఎదురు చూస్తున్నారు. గతేడాది మాదిరిగా హంగూ ఆర్బాటాలు.. శంకుస్థాపనల శిలాఫలకాలకు పరిమితం కాకుండా తలపెట్టిన ప్రతి కార్యక్రమం కార్యరూపం దాల్చాలని..వాటి ఫలితాలు అందుకోవాలని జిల్లా వాసులు కోటి ఆశలతో 2018కు ఘనంగా స్వాగతం చెబుతున్నారు. కోటి కాంతులతో కొత్త ఆశలతో సామాన్యప్రజానీకానికి సంబరాలు తీసుకువచ్చిన నూతన సంవత్సరం 2018లోనైనా జిల్లా ప్రగతి బాటపట్టాలని..గడిచిన మూడున్నరేళ్లలో ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయని పాలక పక్షాలు కొత్త ఏడాదిలోనైనా ప్రజలకు మేలుచేయాలని కోరుతు న్నారు. పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన ప్రత్యేక హోదా విషయంలో యూ టర్న్ తీసుకున్న కేంద్ర పెద్దలు ప్రత్యేక ప్యాకేజిని ప్రకటించి రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేశారు. విభజన హామీల్లో ఒకటైన రైల్వేజోన్ ప్రకటన రానున్న కేంద్రబడ్జెట్ రోజైనా ప్రకటించాలని కోరుతున్నారు. ఇక ఊరించి ఉసురుమనిపించిన మెట్రోరైల్వేప్రాజెక్టు కొత్త సంవత్సరంలోనైనా పట్టాలెక్కాలన్న ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. 2016లో విశాఖ కేంద్రంగా జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో చేసుకున్న రూ.4.67 ఒప్పందల్లో కనీసం 10 శాతం కూడా పెట్టుబడులు 2017లో రాలేదు. అలాగే 2017వ సంవత్సరంలో ఏర్పాటు చేసిన సదస్సులో 10.58 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయిని గొప్పుల చెప్పుకోవటం తప్పు ఇప్పటి వరకు ఒక్క శాతం పెట్టుబడులు కూడా రాలేదు. తద్వారా తమ పిల్లలకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆశిస్తున్నారు. మరో పక్క టాప్–20లో చోటు దక్కించుకుని స్మార్ట్‌సిటీగా ఎంపికై న విశాఖలో గతేడాది పూర్తిగా డీపీఆర్‌ల తయారీ, శంకుస్థాపనలకే పరిమితమైన స్మార్ట్‌సిటీ ప్రాజెక్టులు వచ్చే ఏడాదైనా పట్టాలెక్కాలని కోరుతున్నారు. అలాగే గతేడాది శంకుస్థాపనకు పరిమితమైన ఐఎఎం, పెట్రోయూనివర్సిటీ, అంకురం, ఈఎస్ఐ ఆస్పత్రి, జాతీయ మౌలికసదుపాయాల శిక్షణా సంస్థ, ఇంక్యూబేషన్ సెంటర్‌లతో సిగ్నేచర్ టవర్స్‌వంటి జాతీయ, రాష్ట్ర ప్రభుత్వాలు తలపెట్టిన వివిధ ప్రాజెక్టులు కార్యరూపం దాల్చాలని ఆశిస్తున్నారు. గతేడాది శంకుస్థాపన చేసి పురుషోత్తమపట్నం ఎత్తిపోతల పథకం వచ్చే ఏడాదిలో పూర్తయి గోదావరి నీళ్లు విశాఖకు పరుగులు తీయాలని..తద్వారా సాగులోలేని ఆరున్నరలక్షల హెక్టార్ల వ్యవసాయ భూములు సైతం సాగులోకివచ్చి జిల్లా సశ్యశ్యామలంగా సుభిక్షం కావాలని కోరుతున్నారు.

- 2018లోనైనా ప్రగతి ప్రభవించేనా!
- పాలకుల మనసు మారాలి
- అభివృద్ధి పరుగులు పెట్టాలి
- 2018 ఎన్నికల నామా సంవత్సరం

2017లో ప్రజాధనం వృథా

గత ఏడాదిలో ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టకపోయిన. ప్రజాధనం వృథాయే లక్ష్యంగా 2017లో ఉత్సవల పేరుతో కోట్ల రూపాయలు వెచ్చించారు. అయితే గత ఏడాదిలో నిర్వహించిన ఒక్క ఉత్సవానికి కూడా ప్రజల నుంచి ఆదరణ లేకపోవటంతో, ఇది కేవలం ఈవెంట్ సంస్థలకు, అధికారులకు లాభం చేకుర్చాటానికే తప్ప ఎలాంటి లాభం లేదని పలువురు విమర్శిస్తున్నారు. ఈ ఏడాది అయిన ఇలాంటి వృథా ఖర్చులు కాకుండా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తే బాగుంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.



ఉద్యోగాల ఊసే లేదు

అధికారంలోకి వస్తే ఇంటికో ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చిన టీడీపీ... అధికారంలోకి వచ్చిన మూడున్నర ఏళ్లు అవుతున్న ఒక్క డీఎస్సీ తప్ప మరో ఉద్యోగాన్ని భర్తీ చేయలేదు. గత ఏడాది గ్రూప్–2, గ్రూప్–4లకు నోటిఫికేషన్ విడుదల చేసిన... పోస్టులు భర్తీ మాత్రం కానిరాలేదు. ఈ నూతన సంవత్సరంలోనై లక్షల్లో పెండింగ్ ఉన్న పోస్టులను భర్తీ చేసిన నిరుద్యోగాన్ని తగ్గించాలని పలువురు కోరుతున్నారు. అలాగే నిరుద్యోగ భృతి కింద రూ.2 వేలు చెల్లిస్తామని చెప్పిన టీడీపీ ఈ ఏడాదిలోనై చెల్లించాలని కోరుతున్నారు.

రుణామాఫీలు పూర్తి అయ్యేనా..

టీడీపీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు, డ్వాక్ర మహిళలకు రుణాలను మాఫీ చేస్తామని చెప్పి అనంతరం అధికారంలోకి వచ్చిన తరువాత మూడు విడతల్లో మాఫీ చేస్తామని ప్రకటించారు. అయితే ఇప్పటి వరకు రెండు విడతల్లో రుణా మాఫీ చేసిన చివరి విడతను 2017లో చేస్తామని చెప్పారు. అయితే ఇప్పటి వరకు కేవలం 30 శాతం మంది రైతులకు మాత్రమే మూడో విడత రుణా మాఫీ జరిగింది. అలాగే డ్వాక్ర మహిళ సంఘాలకు అయితే మూడో విడత ఒక్క పైసా కూడా విడుదల చేయలేదు. ఈ నూతన సంవత్సరం అయిన మూడో విడత రుణ మాఫీ అర్హులందరికీ అందించాలని కోరుతున్నారు.

ఆరోగ్యం మెరుగుపడేనా...

గతేడాది మలేరియా, డెంగీ, అంత్రాక్స్ వంటి మహమ్మారుల బారినపడన వందలాది మంది మృత్యువాతపడ్డారు. మరో పక్క పౌష్టికాహార లోపం వల్ల మాతాశిశు మరణాల్లో కూడా జిల్లా జాతీయ స్థాయి రికార్డులకెక్కింది. కనీసం రానున్న 2018లోనైనా మాతా శిశుమరణాల సంఖ్య పూర్తిగా తగ్గి..మారుమూల ఏజెన్సీలోని గిరిపుత్రులతో సహా జిల్లా వాసులు సంపూర్ణ ఆరోగ్యాలతో ముందుకు సాగాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

ఎన్నికలకు ఏడాది

రానున్న 2018లో మొత్తం మూడు ఎన్నికలు జరగనున్నాయి. మొదటిగా సహకర ఎన్నికలు, అ నంతరం పంచాయతీ ఎన్నికలు, అవి ముగిసిన తరువాత స్థానిక ఎన్నికలు జరగనున్నాయి. అవి కాకుండా జీవీఎంసీ కార్పొరేషన్ ఎన్నికలు కూడా ఈ ఏడాదే జరిగే అవకాశాలు ఉన్నాయి. దీంతో ఈ ఏడాది ఓ టు అడగడానికి వచ్చే ముందైన ప్రజల సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఆశాభవంతో ప్రజలు ఉన్నారు.



తాజ్‌లో సందడి

పేదవాళ్లకు సాయం చేస్తా..!



నూతన ఏడాది సందర్భంగా జీవితంలో ప్రతి ఒక్కరూ మార్పు కోరుకుంటారు. అలాగే నేను కూడా వ్యక్తిగతంగా, సమాజంలో మంచి మార్పు వచ్చి ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నా... ఈ ఏడాది నా బర్త్‌డే సెలబ్రేషన్స్ చేసుకోకుండా వాటికి వెచ్చించే ఖర్చు పేదలకు సేవ చేసేందుకు వినియోగిస్తా. ఫిట్‌నెస్ పెంచుకోవడానికి యోగా, ధ్యానం శాస్త్రీయ నృత్యాలకు మరింత పదును పెట్టాలని నిర్ణయించుకున్నా.

–లావణ్యరెడ్డి, కూచిపూడి నృత్యకారిణి

నయా జోష్



బీచ్‌లో ఈవెంట్...

న్యూ ఇయర్ వేడుకలు ఫుల్ జోష్‌గా సాగాయి. ఆకాశమే హద్దుగా యువత సందడి చేసింది. గల్లిగల్లీలో హ్యాపీ న్యూ ఇయర్ అంటూ హోరెత్తించారు. కాకా హోటల్ నుంచి స్టార్ హోటళ్ల వరకూ ఒక్కటే ఉత్తేజం. ఎవరికి తోచిన రీతిలో వారు ఎంజాయ్ చేశారు. స్మార్ట్ సిటీ నయా జోష్‌తో పులకించిపోయింది.



ర్యాంప్‌పై హొయలుపోతున్న వయ్యారి



మాకు మేమే సాటి



న్యూ ఇయర్ బ్యూటీస్



కిర్రాక్ యూత్



త్రీ రోజెస్



చిందేస్తే ఇలాగే ఉంటుంది మరి..



బ్యాండ్ బాజా మోగింది...



యూత్ అంటే మేమే...

రచనలు...కథలు ఇంకా రాస్తా



సమాజంలో ప్రజల ఆలోచన వైఖరిలో మార్పు కోసం రచనలు..కథలు ఇం కా స్త రాయడానికి ప్రయత్ని స్తా. అన్నీ ప్రక్రియల్లో సాహిత్య ప్రాముఖ్యత ను ఇనుముడింప చేస్తా. సాహిత్యంతో మనిషి ఆలోచణ ధోరణిలో మార్పు రావడం కోసం తపన పడాలని ఆకాంక్ష.

– జగద్ధాత్రి పూసల, ప్రముఖ కవియిత్రి, విశాఖపట్నం







నవ సంకల్పం

నోటమాటరాని రైతులు
'పట్టు' తప్పుతున్న అన్నదాతలు
అప్పుల కుంపటిలో అక్కాచెల్లెమ్మలు
వైద్యానికి దూరమవుతున్న బడుగు జీవులు
పింఛన్ కోసం ఎదురు చూస్తున్న అవ్వాతాతలు..
కరువు నేలపై కంటికి కన్పించే దృశ్యాలు.



కొత్త ఏడాది సరికొత్తగా ఉండాలని..
సమస్యలన్నీ సమసిపోవాలని..
కర్షకుల కష్టాలు తొలగిపోవాలని..
రాజన్న కలలు నెరవేరాలని..
నవ సంకల్పంతో అడుగులేస్తున్న జగనన్నకు జనం బ్రహ్మరథం పట్టారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా మూడో రోజు ఆదివారం జననేతకు తంబళ్లపల్లె నీరాజనం పలికింది.

Praja Sankalpa Yaatra

కొండంత ఓదార్పు



పెద్దమ్మకు ధైర్యం చెబుతున్న జగన్

పెద్ద దిక్కు నువ్వే



అవ్వ సమస్యను ఆలకిస్తూ..

సంతోషాల సెల్ఫీ



జగనన్నతో సెల్ఫీ

అన్న దీవెన



చిన్నారికి నామకరణం చేసి..
చెల్లెమ్మను ఆశీర్వదిస్తూ..



అన్నయ్య దీవెన : చెల్లెమ్మలను ఆప్యాయంగా పలకరిస్తున్న జగనన్న

చిట్టి తల్లికి నామకరణం



చిన్నారికి విజయమ్మ అని నామక
వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి



సంఘ మిత్రల సమస్యలు వింటూ..

కొండంత ఆసరా..



అవ్వా.. మీ వెంటే ఉంటా..

జ'గ'నానందం



జగన్‌ను చూసేందుకు మేడలెక్కిన అభిమానులు





ఆరోగ్యంపై ఆరా



కన్నీళ్లు తుడుస్తూ..

భవిష్యత్‌కు భరోసా



రాజన్న బిడ్డను చూసి ఆనందం

ఆప్యాయతకు అండ



కష్టాలు వింటూ ..

విరిసి..మురిసి

పూల బాటలో పాదయాత్ర





...రణం చేస్తున్న



అన్నయ్యతో చెల్లెమ్మలు



నిఘా నీడ : డ్రోన్ కెమెరాలతో పరిశీలన



మహా నివాళి: వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించేందుకు వెళుతున్న జగన్‌మోహన్ రెడ్డి



ఓటేయలేదని..



‘అయ్యా.. రెండేళ్ల క్రితం నాకు యాక్సిడెంట్ అయ్యి కాలు విరిగింది. ఆస్పత్రికి వెళితే కాలు తీసేసినారు. తిండి కూడా లేకుండా అల్లాడతా ఉండా. పింఛన్ కోసం రెండుసార్లు జన్మభూమిలో కాగితాలిచ్చినా. ఓసారి పేరు కూడా వచ్చింది. కానీ నేను టీడీపీ వాడిని కాదని పింఛన్ ఆపేసినారు’ అంటూ తంబళ్లపల్లెలోని రేణిమాకులపల్లెకు చెందిన జబ్బార్ వాపోయాడు. మీరే న్యాయం చేయాలంటూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అభ్యర్థించాడు. రేణిమాకులపల్లెకు చెందిన 48 ఏళ్ల మహబూబ్‌బాషా మాట్లాడుతూ తనకు పుట్టిన కొన్నాళ్లకే రెండు కాళ్లూ పనిచేయడం మానేశాయని, పింఛన్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నట్లు వాపోయాడు. – చిత్తూరు అర్బన్

‘పట్టు’తప్పుతున్నాం!



‘పక్కనున్న కర్ణాటక రాష్ట్రంలో పట్టు రైతులకు గవర్నమెంటు మంచి ఇన్‌సెంటివ్ ఇస్తా ఉండాది. మన ప్రభుత్వం ఏమీ పట్టించుకోవడం లేదు. రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఏటా ఆరు పంటలు వేస్తా ఉండాం. ఎప్పుడూ రైతు అడిగిన ధర ఇవ్వలేదు. పట్టు గూళ్లు అమ్మితే.. కష్టం కూడా దక్కేదిలేదు. మీరు పెద్ద మనసు చేసుకుని పట్టుగూళ్లకు రూ.వంద ఇన్‌సెంటివ్ ఇస్తే మాబోటి రైతులకు ఎంతో మేలు జరుగుతుంది..’ అంటూ ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డిని మదనపల్లె కోళ్ల బైలుకు చెందిన అక్కుల్‌రెడ్డి కోరారు. – చిత్తూరు అర్బన్

ప్రశ్నిస్తే అరెస్టులు



‘అన్నా.. 18 ఏళ్లుగా వెలుగు పథకంలో పనిచేస్తున్నాం. ఇప్పుడు సంఘమిత్రలుగా ఉన్నాం. ప్రభుత్వం చేపట్టే ప్రతి ఒక్క పనినీ ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం. ప్రతి పల్లెకూ తిరుగుతున్నాం. కానీ మాకిచ్చేది నెలకు రూ.1,250లే. అది కూడా గ్రామ సంఘం నుంచి తీసుకోమంటా ఉండారు. కనీసం ఉద్యోగ భద్రత లేదు. దానిక్కూడా బాధ లేదు. మమ్మల్ని మనుషులుగా గుర్తిస్తేచాలు. మా డిమాండ్లపై ప్రభుత్వాన్ని నిలదీద్దీమన్నా.. ధర్నా చేద్దామనుకున్నా వెంటనే అరెస్టు చేసేస్తా ఉండారు. ఇదేం పద్ధతన్నా’ అంటూ తంబళ్లపల్లె మండలం ఎర్రసానిపల్లెకు చెందిన మహిళలు ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. సంఘమిత్ర వ్యవస్థను పటిష్టం చేయాలని, నెలకు రూ.15 వేల వేతనం ఇవ్వాలని కోరారు. – చిత్తూరు అర్బన్

బాబు మోసం



‘డ్వాక్రా రుణాల మాఫీ పేరిట సీఎం చంద్రబాబు మహిళా లోకాన్ని మోసం చేశారు. ఇప్పుడు పసుపు కుంకుమ పేరుతో మూడు వేల రూపాయలిచ్చి, అదికూడా అకౌంట్లో నుంచి డ్రా చేసుకోకూడదని ఆంక్షలు పెట్టారు. పావలా వడ్డీ కూడా రద్దు చేయలేదు. వాటిపై రూ.1.5 పైసలు వడ్డీ కడుతున్నాం’ అంటూ జల్లావారిపల్లెకు చెందిన గణేష్ మహిళా సంఘ సభ్యురాలు సరస్వతమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాదయాత్రలో పాల్గొన్న మహిళలు జగన్‌మోహన్ రెడ్డికి కష్టాలు తెలియజేశారు. – తంబళ్లపల్లె

ఉత్సాహంగా స్కూల్ ఫెస్ట్ పోటీలు


టేబుల్ టెన్నిస్ పోటీలో పాల్గొన్న విద్యార్థులు



ఆనందపురం(భీమిలి): మండలంలోని ఈగ లవానిపాలెంలోని కేకేఆర్ గౌతమి పాఠశాలలో నిర్వహిస్తున్న సాక్షి ఎరీనా వన్ స్కూల్ ఫెస్ట్ పోటీలు రెండో రోజైన ఆదివారం కూడా కొనసాగాయి. చేతిరాత, క్యారమ్స్, స్విమ్మింగ్, బ్యాడ్మింటన్, చదరంగం పోటీలు నిర్వహించారు. విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాల నుంచి ఆర్క్ బ్రిడ్జ్, వీటీ తదితర పాఠశాలల నుంచి సుమారు 450 మంది విద్యార్థులు హాజరయ్యారు. విజేతలకు బహుమతులతో పాటు పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంటర్నేషనల్ టేబుల్ టెన్నీస్ ప్లేయర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డి.వి.ఎస్.వై.శర్మ, అకాడమీ ప్రిన్సిపాల్ బరణ్ బస్, ప్రైమరీ ప్రిన్సిపాల్ స్వర్ణ అక్కినేని, వైస్ ప్రిన్సిపాల్ వి.రవి, క్యాంపస్ ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.


ప్రశంసాపత్రాలతో విద్యార్థులు


స్విమ్మింగ్ పోటీలో పాల్గొన్న విద్యార్థులు

ఉన్నత పదవుల్లో నియమించండి

మంత్రిని కోరిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు


మంత్రి గంటాకు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్సీ గాదె, ఉత్తమ ఉపాధ్యాయులు

ఆరిలోవ: తమను ఉన్నత పదవుల్లో నియమించాలని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాస్‌రావును జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు కోరారు. ఇటీవల జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు పొందిన రాష్ట్రానికి చెందిన తొమ్మిది మంది ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో ఆదివారం మంత్రిని తన ఛాంబర్‌లో కలిశారు. ఉత్తమ సేవలు అందించినందుకు గౌరవమైన పదవుల్లో నియమించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. దీనికి స్పందించిన మంత్రి గంటా ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందించిన వారిలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు గొట్టేటి రవి, వై.చక్రవర్తి, డి. ధర్మరాజు బి.శంకరావు తదితరులు ఉన్నారు.

జిల్లాకోర్టులో నూతన సంవత్సర వేడుకలు


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జ్యోతిర్మయి

విశాఖ లీగల్: జిల్లాకోర్టులో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. విశాఖ న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.వి జ్యోతిర్మయి నూతన క్యాంలెండర్‌ను ఆవిష్కరించారు. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అన్ని న్యాయస్థానాలకు చెందిన న్యాయమూర్తులు, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పూసర్ల బాలకృష్ణ, కార్యదర్శి జె.సత్యసాయి బాబా, కోశాధికారి బలగ సత్యం, ఇతర న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర ప్రశంసనీయం

ఘనంగా వీజేఎఫ్ నూతన సంవత్సర వేడుకలు




వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు మళ్ల, జేసీపీ-2 రవికుమార్‌మూర్తిలను సన్మానిస్తున్న ఏపీఈపీడీసీఎల్ సీఎండీ హెచ్‌వై దొర, ఏయూ మాజీ వీసీ జి.ఎస్.ఎన్.రాజు, వీజేఎఫ్ సభ్యులు

సీతమ్మధార(విశాఖ ఉత్తర): సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర ప్రశంసనీయమైందని ఏపీఈపీడీసీఎల్ సీఎండీ హెచ్‌వై దొర అన్నారు. సీతమ్మధార వినోద వేదికలో ఆదివారం వైజాగ్ జర్నలిస్టుల ఫోరం(వీజేఎఫ్) ఆధ్వర్యంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన మాట్లాడారు. వీజేఎఫ్ ఇతర ప్రాంతాల జర్నలిస్టులకు ఆదర్శంగా పనిచేస్తోందన్నారు. సభ్యుల సంక్షేమ కార్యక్రమాలతో పాటు విద్య, వైద్యం, క్రీడలకు పెద్దపీట వేయడం అభినందనీయమన్నా రు. పోలీస్ జాయింట్ కమిషనర్ -2 రవికుమార్‌మూర్తి మాట్లాడుతూ పోలీసులు అందిస్తున్న సేవలకు జర్నలిస్టులు కూడా పూర్తిస్థాయిలో సహకారం అందిస్తున్నారన్నారు. సెంచూరియన్ యూనివర్సిటీ వీసీ ఆచార్య జి.ఎస్. ఎన్.రాజు, వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు మళ్ల విజయప్రసాద్ మాట్లాడుతూ వీజేఎఫ్ కార్యక్రమాల్లో నగర ప్రముఖులందరినీ భాగస్వాములను చేయడం బాగుందన్నారు. ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ విద్య, వైద్యం, క్రీడలతో పాటు పండగలకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నట్టు తెలిపారు. ఫోరం ఉపాధ్యక్షుడు ఆర్. నాగరాజు పట్నాయక్ సారథ్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం వీజేఎఫ్ రూపొందించిన నూతన క్యాలెండర్, డైరీలను అతిథులు ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ ఉత్తర సమన్వయకర్త సత్తి రామకృష్ణారెడ్డి, 'సాక్షి'బ్యూరో ఇన్‌చార్జి గరికిపాటి ఉమాకాంత్, ఫోరం కార్యదర్శి ఎస్. దుర్గారావు, ఉపాధ్యక్షుడు నానాజీ, సంయుక్త కార్యదర్శి దాడి రవికుమార్ పాల్గొన్నారు.

వైశాఖి పార్లర్‌లో అగ్ని ప్రమాదం

పెదవాల్తేరు(విశాఖతూర్పు): ఎంవీపీ కాలనీలో పెద్ద ప్రమాదం తప్పింది. ఇక్కడ ఓ పార్లర్‌లో ఆదివారం రాత్రి గ్యాస్ లీకవడంతో మంటలు ఎగసిపడ్డాయి. అదృష్టవశాత్తూ ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగలేదు. ఎంవీపీ కాలనీ విజయ ఆస్పత్రి రోడ్డులోని వైశాఖి పార్లర్‌లో రాత్రి 7.30 గంటల సమయంలో గ్యాస్ లీకై పక్కనే ఉన్న నూనెకు మంటలు వ్యాపించాయి. ఇంతలో పార్లర్ సిబ్బంది అగ్నిమాపక శాఖకు ఫిర్యాదు చేశారు. వెంటనే వచ్చిన ఫైరింజన్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. అగ్నిమాపక శాఖ ఆపరేటర్ ఏవీ రాజు, సిబ్బంది పీవీఆర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌టీఎస్ పూర్తయ్యేదెప్పుడు..?

- ఎనిమిదేళ్లైనా కలగని మోక్షం
- 2018కి పూర్తి చేస్తామంటున్న జీవీఎంసీ
- కొత్త బీఆర్‌టీఎస్‌కు ప్రణాళికలు

విశాఖసిటీ:మహా విశాఖ నగర పరిధిలో బీఆర్‌టీఎస్ రహదారి ఎనిమిదేళ్లు గడిచినా పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాలేదు. ఇప్పటికీ రెండు కిలోమీటర్ల మేర పనులు సాగుతున్నాయి. మొదటి దశ పూర్తి కాకుండానే రెండో దశలో 90 కిలో మీటర్ల మేర మరో బీఆర్‌టీఎస్ రోడ్డు కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తుండటం గమనార్హం. ఇప్పటికే పూర్తయిన రహదారి కూడా లక్ష్యానికి దూరంగా ఉంది.

ప్రజా రవాణా వ్యవస్థను మెరుగు పరిచేందుకు జీవీఎంసీ పరిధిలో 2009లో బస్ ర్యాపిడ్ ట్రాన్సిస్ట్ సిస్టమ్ (బీఆర్‌టీఎస్)కు శ్రీకారం చుట్టారు. రూ.450 కోట్ల వ్యయంతో 43.36 కిలో మీటర్ల పొడవున రహదారి నిర్మాణం ప్రారంభించారు. స్థల సేకరణ విషయంలో కొన్ని ప్రాంతాల్లో వివాదాలు పరిష్కారం కాకపోవడంతో ఇంకా 2 కి.మీ వరకూ నిర్మాణం నిలిచిపోయింది. ముఖ్యంగా పాత అడివివరం నుంచి సింహాచలం సమీపంలోని గోశాల వరకూ నిర్మాణం పూర్తి కాలే దు. స్మార్ట్‌సిటీ, మాస్టర్ ప్లాన్ రహదారుల నిర్మాణంలో భాగంగా ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించగా 700 మీటర్ల మేర పరిష్కారమైంది. మిగిలిన 1.3 కి.మీ దూరానికి సంబంధించి వివాదం సమసిపోలేదు.

అమలు తీరుకు రెండు సంస్థల సర్వే

ఇప్పటి వరకూ గ్రేటర్ పరిధిలో 41.5 కి.మీ. మేర బీఆర్‌టీఎస్ రహదారి నిర్మాణం పూర్తయిం ది. అయితే దీని లక్ష్యం మాత్రం నెరవేరలేదు. బస్సులు మాత్ర మే తిరిగేందుకు ఉపయోగపడాల్సిన ఈ రహదారిలో అన్ని వాహనాలూ ప్రయాణం సాగి స్తున్నాయి. దీంతో 95 శాతం నిర్మాణం పూర్తయినా లక్ష్యాన్ని మాత్రం చేరుకోలేకపోతున్నారు. పక్కాగా రోడ్డును అందుబాటులో తీసుకొచ్చేందుకు 2016లో జీవీఎంసీ అధికారులు, నగర పోలీస్, ఆర్టీసీ అధికారులు అహ్మదాబాద్‌ను సందర్శించి అక్కడ అమలు తీరుపై అధ్యయనం చేశారు. 87 కి.మీ పరిధిలో ఉన్న అక్కడ బీఆర్‌టీఎస్‌లో బస్సుల మాత్రమే రాకపోకలు జరిగేలా చర్యలు తీసుకునేందుకు 1000 మంది సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. బస్సుల రాకపోకలు, ఇతర సమాచారం ప్రయాణికులకు చేరవేసేందుకు రూ.కోటితో బస్టాపులను ఆధునికీకరించినట్లు గుర్తించారు. అదే తరహాలో ఇక్కడ సైతం అమలు చేయాలని భావించినా.. ఇంత వరకూ కార్యరూపం దాల్చలేదు. స్మార్ట్‌సిటీ నేపథ్యంలో బీఆర్‌టీఎస్ పటిష్ట అమలు కోసం స్మార్ట్‌సిటీ ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్ ఏఈకామ్ ఇప్పటికే దీనిపై కసరత్తు చేస్తోంది.

హైవే అనుసంధానం కోసం: బీఆర్‌టీఎస్ నిర్మాణ సక్రమంగా జరగలేదనే వాదనలూ వినిపిస్తున్నాయి. ట్రాఫిక్ రద్దీకి ఎక్కడా చిక్క కూడదనే ఉద్దేశంతో నిర్మించిన బీఆర్‌టీఎస్ ఆ దిశగా చేరుకోలేకపోయింది. ఉదాహరణకు మద్దిలపాలెం నుంచి హనుమంతువాకకు వెళ్లే బీఆర్‌టీఎస్‌కు మార్గమధ్యలో హైవే రహదారి ఎదురవుతోంది. ఈ ప్రాంతంలో బస్సు హైవేలోనే వెళ్లాల్సిన పరిస్థితిపై అధ్యయనం చేసి రెండు వైపులా 5 మీటర్ల మేర బీఆర్‌టీఎస్ విస్తరించాలని సూచించింది. దీనిపైనా జీవీఎంసీ పునరాలోచిస్తోంది.

మరో బీఆర్‌టీఎస్‌కు సిద్ధం

మొదటి దశలో బీఆర్‌టీఎస్ ఇంకా పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాకముందే మరో బీఆర్‌టీఎస్ కోసం ప్రణా ళికలు సిద్ధం చేస్తుండటం గమనార్హం. కొత్తగా టూ ప్లస్ టూ కారిడార్ ఏర్పాటు చేయాలని అర్బన్ మాస్ ట్రాన్సిస్ట్ కన్సల్టెంట్ కంపెనీ ప్రజా రవాణా వ్యవస్థకు నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తున్న అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు నివేదిక అందించింది. 90 కి.మీ మేర మరో బీఆర్‌టీఎస్‌కు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మొదటి దశ రహదారులే సరిగ్గా అందుబాటులో లేనప్పుడు ఇంకో రహదారి ఎందుకనే వాదనలూ వినిపిస్తున్నాయి.

అమల్లోకి తీసుకొస్తాం



బీఆర్‌టీఎస్ అమలుకు సంబంధించి రవాణా వ్యవస్థను పటిష్టంగా అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. స్థల సేకరణ వివాదాలు పరిష్కరించాక మిగిలిన 2 కి.మీ. పూర్తి చేస్తాం. ఆ తర్వాత బస్సులు మాత్రమే ప్రయాణించేలా జాగ్రత్తలు తీసుకునేందుకు చర్యలు తీసుకుంటాం.

– హరినారాయణన్, జీవీఎంసీ కమిషనర్

గమనిక : వైభవ్ జ్యూయలర్స్, లక్కీ షాపింగ్ మాల్, సెల్‌పాయింట్, కో-స్పాన్సర్స్ మరియు ఈ పేజీలో ప్రకటించిన షోరూములలో షాపింగ్ చేసి లక్కీ డ్రా కూపన్లు పొందండి.

నేటి డ్రా
వేదిక : భూమాత రియల్ ఎస్టేట్స్, రామాటాకీస్ జం॥
సమయం : సా॥ గం॥ 4.30 ని॥లకు

ట్రెకింగ్‌లో ‘మిస్సింగ్’

- సీతమ్మధార నుంచి సింహగిరికి ట్రెకింగ్‌కు బయల్దేరిన 20మంది
- దారి తప్పిన ఆరుగురు
- ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజుకు సమాచారం
- గ్రేహౌండ్స్, పోలీస్‌శాఖ, నేవీ సహాయంతో ఆచూకీ
- సింహగిరికి తీసుకొచ్చిన వైనం


తప్పిపోయిన యువకులను సింహగిరికి తీసుకొస్తున్న గ్రేహౌండ్స్ సిబ్బంది, దేవస్థానం ఈవో రామచంద్రమోహన్ తదితరులు


పరిశీలిస్తున్న వుడా వీసీ బసంత్‌కుమార్


బాధిత యువకులతో ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, డీసీపీ ఫకీరప్ప, గ్రేహౌండ్స్ కమాండర్, సిబ్బంది

సింహాచలం(పెందుర్తి): ట్రెకింగ్ కోసం బయల్దేరిన ఆ యువకులు దారి తప్పారు. 32కి.మీ మేర ఆవరించిన సింహగిరి కొండపై, అటవీప్రాంతంలో వీరి జాడ తెలియరాలేదు. కాసేపు ఆరుగురు యువకులు నరకం చూశారు. వివరాలివీ.. సీతమ్మధారకు చెందిన 20మంది ఆర్‌ఎస్‌ఎస్ యూత్ వింగ్(వీరంతా విద్యార్థులే) సభ్యులు అక్కడి కొండపై నుంచి సింహగిరికి ట్రెకింగ్ కోసం ఆదివారం ఉదయం 6గంటల సమయంలో బయలుదేరారు. నడవలేక వారిలో 14మంది తిరుగు పయణమయ్యారు. కానీ సీతమ్మధార ప్రాంతానికి చెందిన దాట్ల సందీప్‌వర్మ (20) కె.వెంకట్ (20), మురళీనగర్‌కి చెందిన సందీప్ బెహరా (15), ఆర్.కె.బీచ్ ప్రాంతానికి చెందిన హెచ్. సుర్యాష్ (18) జగదాంబ సెంటర్ ప్రాంతానికి చెందిన పి.చిరంజీవి (18), దినేష్ పరోహిత్ (20)లు అలాగే ముందుకువెళ్లారు. కొంతదూరం వెళ్లేసరికి అడవిలో చిక్కుకుపోయారు. ఎటువైపు వెళ్లాలో తెలియని పరిస్థితి. ఎంత వెతికినా దారి కనపడలేదు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు దారి కనుక్కునే ప్రయత్నం చేశారు. చేసేది లేక మధ్యాహ్నం ఒంటిగంటన్నర సమయంలో ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు బంధువుకు మొబైల్‌లో సమాచారం అందించడంతో ఆయన ఆ విషయాన్ని విష్ణుకుమార్‌రాజుకు చేరవేశారు. స్పందించిన ఎమ్మెల్యే అదే విషయాన్ని జిల్లా కలెక్టర్, ఆర్డీవో, సీపీ, డీసీపీ ఫకీరప్పలకు ఫోన్ చేసి రెస్క్యూ టీంను పంపించాలని కోరారు. సింహాచల దేవస్థానం ఈవో కె.రామచంద్రమోహన్‌కి సమాచారం అందించారు.

గాలించిన బృందాలు

సింహగిరికి కొండల్లోకి వెళ్లిన డీసీపీ ఫకీరప్ప గ్రేహౌండ్స్ పోలీసులను కూడా రంగంలోకి దించారు. ఈవో రామచంద్రమోహన్, పలువురు సిబ్బంది కూడా హిల్‌టాప్ రోడ్డుకు వెళ్లారు. ఎట్టకేలకు తప్పిపోయిన వారి జాడను గ్రేహౌండ్స్ సిబ్బంది కనుక్కొన్నారు. వెంటనే నేవీకి సమాచారం అందించడంతో అక్కడికి వచ్చిన నేవీ హెలికాప్టర్ వారిని తాళ్ల సహాయంతో పైకి తీసుకొచ్చారు. అక్కడి నుంచి వాహనాల్లో సింహగిరికి తీసుకొచ్చారు. డీసీపీ ఫకీరప్ప, గ్రేహౌండ్స్ అసాల్ట్ కమాండెంట్ వి.మధుసూధనరావులను విష్ణుకుమార్‌రాజు, దేవస్థానం అధికారులు అభినందించారు. గోపాలపట్నం సీఐ వైకుంఠరావు తదితరులు ఆపరేషన్‌లో పాల్గొన్నారు.

భయమేసింది

దాదాపు ఐదు గంటలపాటు దారి తెలియక భయభ్రాంతులు చెందామని తప్పిపోయిన వారంతా మీడియాకు తెలిపారు. ఎటుచూసినా తుప్పలుతో అడవి కనిపించిందని, దారి తెలియక తీవ్ర ఇబ్బందులు పడ్డామన్నారు. అడవి పంది కనిపించడంతో మరింత భయపడ్డామన్నారు.

సెల్ సిగ్నళ్ల ఆధారంగానే..

సెల్ సిగ్నళ్ల ఆధారంగానే ఆచూకీ కనుక్కోగలిగామని, సమాచారం చేరవేసేందుకు కూడా ఉపయోగపడిందని యువకులు తెలిపారు. లేదంటే అడవిలో తమ పరిస్థితి దారుణంగా మారేదన్నారు. కాగా వుడా వీసీ బసంత్‌కుమార్ కూడా హెలీకాప్టర్‌లో వెళ్లి యువకుల ఆచూకీ కోసం వెతికారు.

‘థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్’ రద్దు చేయాలి

సీతంపేట(విశాఖ ఉత్తర): మోటార్ వాహనాలపై భారీగా పెంచిన థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్‌ను తక్షణం రద్దు చేయాలని అఖిల పక్ష ఆటో మోటార్ కార్మిక సంఘాల ఐక్యవేదిక ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. పౌరగ్రంథాలయంలో ఆదివారం అఖిలపక్ష ఆటో మోటార్ కార్మిక సంఘాల ఐక్యవేదిక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా ఏపీ ఆటోడ్రైవర్స్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వామనమూర్తి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రూ.కోట్లు ఆదాయాన్ని ఆర్జిస్తున్న రవాణా రంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు. రవాణా రంగంలో వాహనాలపై థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ భారీగా పెంచడమే కాకుండా, పెద్దనోట్ల రద్దు, జీఎస్టీతో రవాణా రంగంపై మరింత భారం పడిందన్నారు.

ఎఫ్‌సీలపై రోజుకు రూ.50ల పెనాల్టీ, డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్ గతంలో రూ.50 ఉంటే ఇప్పుడు రూ.1000కి పెంచడం అన్యాయమన్నారు. ఎఫ్‌సీ చలనా రూ. 320 నుంచి రూ,700లకు పెంచి రవాణా రంగంలోని ఆటో, లారీ, గూడ్స్ వెహికిల్స్‌పై భారం మోపారని ఆవేదన వ్యక్తం చేసారు. దీనికి తోడు నిరంతరం ట్రాఫిక్ పోలీస్, రవాణా శాఖ అధికారులు నిబంధనల పేరుతో పెద్ద ఎత్తున కేసులు నమోదు చేసి వేలాది రూపాయల జరిమానా విధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లారీ ఓనర్ల అసోషియేషన్ జేఏసీ గౌరవాధ్యక్షుడు జానకి రామిరెడ్డి మాట్లాడుతూ టోల్ ప్లాజా కాలపరిమితి ముగిసినా లారీ డ్రైవర్ల నుంచి ఫీజుల వసూలు చేయడం అన్యాయమన్నారు. వాహన డ్రైవర్లపై దొంగతనాలు అంటగడుతూ వాహనాలను సీజ్ చేస్తుండటంతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని తెలిపారు. సమావేశంలో మోటార్ కార్మిక సంఘాల ప్రతినిధులు వై.దుర్గామల్లేశ్వరరావు, అడ్డూరి శంకరరావు, ఎస్.కె. రెహమాన్, సింహాద్రి, రాజు, పి.వి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

హత్యాయత్నం కుట్ర భగ్నం

- టాస్క్‌ఫోర్స్ సమాచారంతో రంగంలోకి దిగిన కంచరపాలెం పోలీసులు
- నలుగురి అరెస్టు, 7కత్తులు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన సీఐ చంద్రశేఖర్


కంచరపాలెం పోలీస్ స్టేషన్‌లో కేసు వివరాలు వెల్లడిస్తున్న సీఐ చంద్రవేఖర్

ఎన్‌ఏడీ జంక్షన్(విశాఖ పశ్చిమ): జ్ఞానాపురానికి చెందిన లంక వినయ్‌ను హత్య చేసేందుకు ప్రయత్నించిన గొల్ల కంచరపాలేనికి చెందిన పల్ల లోకేష్ అలియాస్ పులి చేసిన కుట్రను కంచరపాలెం పోలీసులు భగ్నం చేశారు. సీఐ చంద్రశేఖర్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జ్ఞానాపురం సమీపంలోని పాత రైల్వే క్వార్టర్స్‌లో అనుమానాస్పదంగా కొందరు సంచరిస్తున్నారన్న టాస్క్‌ఫోర్స్ పోలీసుల సమాచారంపై పోలీసులు రంగంలోకి దిగారు. ఈ మేరకు హత్యయత్నానికి పాల్పడేందుకు సిద్ధంగా ఉన్న పల్ల లోకేష్ అలియాస్ పులి, ఒడిశాకు చెందిన శంకర్ గౌడ్ అలియాస్ పిల్లి, రుషికొండకు చెందిన అంబటి మధుసూధన్, రామాటాకీస్ వద్ద నివాసముంటున్న గుడ్ల వినయ్‌కుమార్‌లను అరెస్టు చేశామన్నారు. వారి వద్ద నుంచి 7 కత్తులు కూడా స్వాధీనం చేసుకున్నారు.

గతంలో మద్రిపాలెం వద్ద ఆటో డ్రైవర్ హత్య జరిగిన సందర్భంలో కూడా వినయ్ బృందం, లోకేష్‌పై దాడి చేసేందుకు యత్నించగా, లోకేష్ తప్పించుకున్నాడన్నారు. ఈ గొడవను అడ్డుకోవడానికి వచ్చిన ఆటో డైవర్ బలైన విషయం తెలిసిందే. వినయ్ జైలుకు వెళ్లి వచ్చిన తరువాత లోకేష్‌ను ఫోన్లో బెదిరించడంతో హత్యకు కుట్ర పన్నాడన్నారు. ఇందుకోసం స్నేహితుల సహాయం కోరాడన్నారు. అనకాపల్లిలో వీరంతా పార్టీ చేసుకునేందుకు వెళ్లి తిరిగి వస్తుండగా హైవేపై కత్తులు కొనుగోలు చేశారు. వాటిని పాతబడిన రైల్వే క్వార్టర్స్‌లోని ఓ గదిలో గోనె సంచిలో దాచి పెట్టారు. కొన్నాళ్లగా వినయ్‌ను హత్య చేసేందుకు యత్నిస్తున్నారన్నారు. ఇంతలో అనుమానాస్పందంగా టాస్క్‌ఫోర్స్ పోలీసులకు కనబడడంతో వారి కుట్ర భగ్నమైంది. నిందితుల్లో నలుగురిపై గతంలో కూడా కేసులు నమోదయ్యాయి. తాజాగా వీరి చరిత్రపై దర్యాప్తు చేపట్టారు. కేసులో కీలక పాత్ర పోషించిన ఎస్ఐ ఉమామహేశ్వరరావు, కానిస్టేబుల్ అప్పారావులను సీఐ అభినందించారు.

బండారూ..నోరు అదుపులో పెట్టుకో!

- రాజకీయ గురువునే వెన్నుపోటు పొడిచిన నువ్వా.. వైఎస్సార్ సీపీ గురించి మాట్లాడేది!
- జెర్రిపోతులపాలెం ఘటన వెనుక మీ కొడుకు పాత్ర లేదని నిరూపించగలరా?
- మా ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధమా?
- వైఎస్సార్‌సీపీ పెందుర్తి సమన్వయకర్త అదీప్‌రాజ్ సవాల్


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ పెందుర్తి నియోజకవర్గ సమన్వయకర్త అదీప్‌రాజ్

పెందుర్తి: ప్రజల మధ్య, మహిళలున్నారనే సభ్యత కూడా లేకుండా బండబూతులు మాట్లాడిన ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తిపై వైఎస్సార్‌సీపీ పెందుర్తి సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్‌రాజ్ ధ్వజమెత్తారు. నోరు అదుపులో పెట్టుకోవాలని ఎమ్మెల్యేను హెచ్చరించారు. తమ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబంపైనా, ఎంపీ విజయసాయిరెడ్డిపైనా మరోమారు కారుకూతలు కూస్తే సహించబోమన్నారు. ఆదివారం పెందుర్తి పార్టీ కార్యాలయంలో విలేకరులతో అదీప్‌రాజ్ మాట్లాడుతూ పరవాడలో సినిమా టికెట్లు అమ్ముకునే బండారుకు రాజకీయ భిక్ష పెట్టిన మహానుభావుడు పైలా అప్పలనాయుడు అని గుర్తు చేశారు. నమ్మకంతో ఎంపీపీని చేస్తే ఆయనకు కూడా వెన్నుపోటు పొడిచి ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకున్న హీన చరిత్ర బండారుది అని ధ్వజమెత్తారు.

పెందుర్తి ఎమ్మెల్యే ఎవరు? అని ఎవర్ని అడిగినా ‘బూతులు మాట్లాడే బండారు’ అంటూ గుర్తుచేస్తుంటారని ఎద్దేవా చేశారు. నాలుగు సార్లు ఎమ్మెల్యే, ఓ సారి మంత్రిగా పనిచేసిన వ్యక్తి ఇంత దిగజారుడు రాజకీయాలు చేయడం ఈ నియోజకవర్గానికే సిగ్గుచేటన్నారు. మీ చరిత్ర చూసుకోకుండా రాష్ట్రానికి సువర్ణ పాలన అందించిన దివంగత డాక్టర్ వైఎస్సార్ గురించి, ప్రజా సమస్యలపై రేయింబవళ్ళు కష్టపడుతున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ విజయసాయిరెడ్డి గురించి దిగజారుడు వాఖ్యలు చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటా యని హెచ్చరించారు.

బహిరంగ చర్చకు సిద్ధమా?

జెర్రిపోతులపాలెంలో దళిత మహిళపై కీచక పర్వానికి దిగింది..అరెస్ట్ అయింది టీడీపీ నాయకులు కాదా? అని అదీప్‌రాజ్ ప్రశ్నిం చారు. ఘటనకు కొద్దిసేపటి క్రితం వరకు బండారు కుమారుడు అప్పలనాయుడు అక్కడ లేరని నిరుపించగలరా? అన్నారు. ఎన్టీఆర్ గృహకల్ప లబ్ధిదారుల జాబితాలో వైస్ ఎంపీపీ మడక పార్వతి, జెడ్పీటీసీ సూర్యామణి భర్త వెంకటరావు సహా 10మంది టీడీపీ నాయకుల పేర్లు లేవా..?, అందులో ఒక లబ్ధిదారుడు మృతిచెందిన మాట వాస్తవం కాదా? అని నిలదీశారు. బండారు, అతని కుమారుడు, టీడీపీ నాయకులు చేస్తున్న దోపిడీపై తాము చేసిన ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధమేనా? అని అదీప్ సవాల్ విసిరారు. పార్టీ మండల అధ్యక్షుడు నక్కా కనకరాజు, వార్డుల అధ్యక్షులు ముమ్మన వెంకటరమణ, బొట్టు సన్యాసిరావు, దాసరి రాజు, సీనియర్ నాయకులు బాదిరెడ్డి చినబాబు, ఎల్‌బీ నాయుడు, అన్నంరెడ్డి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

జీవనశైలి కొత్త పుంతలు



పాత వస్తువులకు స్వస్తి

కొత్త పరిజ్ఞానం అందిపుచ్చుకుంటూ..

జీవన విధానంలో గణనీయమైన మార్పు

కొత్త సంవత్సరం వస్తుందంటే ప్రతి ఒక్కరూ కొత్తదనం కోరుకుంటాడు. అంతే జోష్ నింపుతూ నూతన ఉత్సాహాన్ని కొత్త సంవత్సరం తీసుకువస్తుంది. ఈ క్రమంలోనే పాత వస్తువులకు స్వస్తిపలికి కొత్త పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటున్నారు. అన్ని రంగాల్లోను కొత్తదనం వచ్చింది. మొబైల్ ఫోన్ల దగ్గరనుంచి ఇంటికి వేసే రంగుల వరకు కొత్త పోకడలు సంతరించుకున్నాయి. జీవనశైలిలో గణనీయమైన మార్పు కనిపిస్తోంది.

న్యూ వేవ్

అచ్యుతాపురం(యలమంచిలి):

పాతఫోన్లకు స్వస్తిపలికి ఎక్కువ మంది స్మార్ట్‌ఫోన్ వినియోగంలోకి వచ్చేశారు. చౌకగా జియో నెట్‌వర్క్ అందడంతో వాట్సాప్, వీడియోకాలింగ్ వినియోగిస్తున్నారు. ఈ క్రమంలో స్మార్ట్‌ఫోన్ వినియోగం పెరిగింది.

విద్యారంగంలో..

విద్యలో వినూత్న మార్పులువచ్చాయి. ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో డిజిటల్ క్లాసులు ఏర్పాటు చేశారు. ప్రొజెక్టర్ల ద్వారా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు. ప్రభుత్వం ఇటీవల ఆనందలహరి పాఠశాలలను అమల్లోకి తీసుకువచ్చి కొత్తదనానికి శ్రీకారం చుట్టింది.



డిజిటల్ తరగతులు వీక్షిస్తున్న విద్యార్థులు

వ్యవసాయరంగంలో...

వ్యవసాయరంగంలో వరి పంట కోత, నూర్పు, కలుపుతీత యంత్రం అందుబాటులోకి వచ్చాయి. జిల్లావ్యాప్తంగా రైతులు బిందుసేద్యం, తుపర్లసేద్యం పరికరాలు కొనుగోలు చేశారు. వ్యవసాయబోరుకు సోలార్ పంపులను ఏర్పాటు చేసుకున్నారు.



యంత్రంతో వరికోత

యంత్రాలలో కొత్తదనం

వెల్డింగ్, టర్నర్, కార్పెంటరీలో యంత్రాల వినియోగం పెరిగింది. వెల్డింగ్‌లో మినీ యంత్రాలు వచ్చాయి. టర్నర్‌లో వాడే లేత్‌మిషన్ కొత్త యంత్రం వచ్చింది. పాత యంత్రంలో ఆబ్జెక్ట్‌ని సెంట్రింగ్‌చేయడంలో ఇబ్బంది పడాల్సి వచ్చేది. కొత్త యంత్రంలో ఒక స్క్రూని ఆపరేట్ చేయడం ద్వారా సెంట్రింగ్ అవుతుంది. కార్పెంటర్‌లో రంపాలనుంచి నునుపు చేయడం, రంధ్రాలు చేయడం తలుపులపై డిజైన్‌లు చెక్కడానికి వినియోగించే యంత్రాలు గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాయి. ఇదివరకు వినియోగించే పరికరాల స్థానాన్ని యంత్రాలు ఆక్రమించాయి.



లేత్‌యంత్రంలో కొత్తది పాతది

బుల్లెట్ వచ్చింది...

వాహనాలలో దశాబ్దాల క్రితం వినియోగంలో ఉండే బుల్లెట్ బైక్‌లు మళ్లీ తెరపైకి వచ్చాయి. జిల్లాలో గ్రామీణప్రాంతంలో కొత్తవెర్సన్‌లో తయారుచేసిన ఎన్‌ఫీల్డ్, బుల్లెట్లను వినియోగిస్తున్నారు. 300 సీసీ బైక్‌లను కొనుగోలుచేస్తున్నారు. లేడీబైక్ లకు గిరాకీ పెరిగింది. ఇంట్లో మగ, ఆడ ఇద్దరూ డ్రైవింగ్ నేర్చుకుంటున్నారు. దీంతో ఇద్దరికీ పిల్లలకు డ్రైవ్ చేయడానికి వీలుగా లేడీబైక్‌లను కొనుగోలుచేస్తున్నారు.



వినియోగంలోకి వస్తున్న పాత బుల్లెట్‌లు (1965లో తయారైన ఎన్‌ఫీల్డ్ బైక్)

విద్యావిధానంలో పెనుమార్పులు



విద్యావిధానంలో పెనుమార్పులు వచ్చాయి. డిజిటల్ తరగతులు నిర్వహించడం ఉపాధ్యాయులకు శ్రమ తగ్గింది. విద్యార్థులకు పాఠ్యాంశాలు బాగా అర్థమవుతున్నాయి. బోధన పద్ధతిలో మార్పులు వచ్చాయి. ఆనందలహరి పాఠశాలల, కస్తూర్బా బాలికల పాఠశాలల వల్ల ప్రమాణాలతో కూడిన విద్య అందుతుంది. ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వ పాఠశాలలో విజయవంతంగా అమలుచేస్తున్నాం. విద్యావిధానంలో కొత్తదనం సంతరించుకుంది.

– **కె.విజయ**, ప్రధానోపాధ్యాయురాలు, అచ్యుతాపురం హైస్కూల్

టీవీల్లో ఎల్ఈడీల హవా

మ్యూజిక్, టీవీలలో పెనుమార్పు వచ్చింది. వీసీఆర్, సీడీప్లేయర్లు అనతికాలంలోనే కనుమరుగైపోయాయి. మెమోరీ చిప్, బ్లూటూత్ ద్వారా వీడియో, ఆడియోలను ప్లే చేయవచ్చు. బ్లూటూత్ ప్రింటర్లు అందుబాటులోకి వచ్చాయి. పిక్చర్ ట్యూబ్, ఏసీడీ టీవీలు కనుమరుగయ్యాయి. కంప్యూటర్,టీవీసౌకర్యాన్ని అందించేలా ఎల్ఈడీ టీవీలు అందుబాటులోకివచ్చాయి.



సీడీప్లేయర్లకు బదులుగా వాడుతున్న చిప్‌లు

తగ్గిన సున్నం వినియోగం..

సంక్రాంతి వస్తుందంటే ఇంటికి సున్నం వేయాలంటారు. ఇప్పటివరకూ సున్నంవేసేవారు. ఇప్పుడు రంగులువేయాలంటే సున్నం పనికిరాదు. వైట్ సిమెంట్‌ను దాటుకొని గోడలకు పుట్టీపెట్టి రోయల్‌పెయింట్లు వేస్తున్నారు. అందంగా సీలింగ్‌చేయించి రంగులు అద్దుతున్నారు. కొత్తగా నిర్మించిన భవనానికి లోన బయటకూడా పుట్టీ పెట్టి రంగులు వేస్తున్నారు.

జీవనశైలిలో మార్పులు తప్పనిసరి



గతంలో తల్లిదండ్రులను పిల్లలు ఆస్పత్రికి తీసుకెళ్లేవారు..కానీ ఇప్పుడు పిల్లలను తల్లిదండ్రులు తీసుకెళ్తున్నారు. చిన్నతనంలోనే బీపీ, షుగర్, గుండెజబ్బులు వస్తున్నాయి. ఒత్తిడివల్ల ఈ పరిస్థితి వస్తోంది. అలాగాకుండా స్టే ఫిట్ అండ్ బీ హెల్తీ అనే ఉద్దేశ్యంతో రోజూ వాకింగ్, జీవనశైలిలో మార్పులు చేసుకోవడం, ఆహార అలవాట్లు మార్చుకోవడం చేయాలనుకుంటున్నాను. ఈ 2017 సంవత్సరంలోనే ఈ నిర్ణయం తీసుకుని అమలు చేస్తున్నాను. దీనివల్ల ఐదు కిలోల బరువు తగ్గాను. 10 కిలోల బరువు తగ్గితే 40 ఏళ్లలో వచ్చే బీపీ, షుగర్, గుండెజబ్బులను దూరం చేసుకోవచ్చు.

–ఉమ్మిడి భాస్కరరావు, సామాజిక కార్యకర్త, విశాఖ

నవ్వుతూ ఉండాలి



హాస్యంతో ప్రతి నెలా మూడో ఆదివారం వినోదవల్లరి పేరుతో నగర హాస్యాభిమానులను అలరిస్తున్నాం. నిత్యం నవ్వడం వల్ల ఆరోగ్యంగా ఉండడమే కాకుండా పాజిటివ్ థింకింగ్ కూడా అలవడుతుంది. ఈ కొత్త సంవత్సరంలో ఎక్కువ మందిని నవ్వించే ప్రయత్నం చేస్తా.

–భాస్కరాచారి, క్రియేటివ్ కామెడీ క్లబ్, విశాఖ

సమన్వయంతో పనిచేస్తా



అటు ఉద్యోగులకు, ఇటు ప్రజలకు పలు రకాల సామాజిక సేవా కార్యక్రమాలు చేశా. కొత్త సంత్సరంలో కూడా విశాలాక్షినగర్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులతో సమన్వయంతో కలసి మరింత అభివృద్ధి చేయాలని సంకల్పం. ఈ మేరకు అందరి సహకారంతో కాలనీని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలనుకుంటున్నా..

–ఎన్. ఆనందరావు, ఏపీ ఎన్‌జీవో అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, విశాఖ

యంత్రాలతో పని సులభం



యంత్రాలలో మార్పులు పనిని సులభం చేశాయి. పాత లేత్‌మిషన్‌లో ఆబ్జెక్ట్‌ని సెంట్రింగ్ చేయాలంటే చాలా సమయం పట్టేది. కొత్త మిషన్‌లో సింగిల్ స్క్రూతో ఆబ్జెక్ట్‌ని సెంట్రింగ్ చేయవచ్చు ఆటోమెటిక్ సిస్టం డెవెలప్ అయ్యింది. వెల్డింగ్ లోనూ చిన్న యంత్రాలు వచ్చాయి. బాలికలు కూడా యంత్రాల వద్ద పనిచేయడానికి వీలవుతుంది.

– **ఆర్. పావని**, ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాల

సాంకేతిక రంగంలో ఎంతో మార్పు



మా ఇంట్లో వీసీఆర్, సీడీ ప్లేయర్, బ్లూ టూత్‌ప్లేయర్లు ఉన్నాయి. నా చిన్నప్పటికీ ఇప్పటికీ మార్పు వచ్చేసింది. వీడియో, ఆడియో ప్లే చేయాలంటే చిప్ ఉంటే సరిపోతుంది. బ్లూటూత్‌లో సెల్ నుంచి ప్లేచేయవచ్చు. డాటా సీడీలలో నిలవ్వచేయాల్సిన పనిలేదు. నెట్‌లో క్లౌడ్‌లో టీబీల స్టోరేజీ లభిస్తుంది. స్మార్ట్‌ఫోన్, నెట్ ఉంటే బ్లూటూత్ ద్వారా ప్లే చేసుకోవచ్చు. నానో టెక్నాలజీతో మార్పు వేగంగా వస్తుంది. ప్రస్తుత ఎల్ఈడీ టీవీ హెచ్‌డీ నడుస్తుంది.

– **బి.శశాంక్**, విద్యార్థి, విశాఖపట్నం

మన భీమిలి



మధురవాడ - రాముునాయుడు: 9010275754
పీఎంపాలెం-సత్యనారాయణ: 9505507672
పద్మనాభం-బంగారునాయుడు: 9640947827
కొమ్మాది-ఎంవీఎస్ బాపూజీ: 9666203555

కోటి ఆశలు..
కొంగొత్త ఆశయాలు



తగరపువలస:

నూతన సంవత్సరానికి కోటి ఆశలు.. కొంగత్త ఆశయాలతో ప్రజలు స్వాగతం పలికారు. 2017కు వీడ్కోలు చెప్పారు. 2018లో అన్ని వర్గాలకు మేలు జరగాలని ఆకాంక్షించారు. మరి కొత్త మంది పలు అంశాలను అలవర్చుకుంటామని ప్రతిన భూనారు.

2018 కి ఘనస్వాగతం

భీమిలి నియోజకవర్గంలో ప్రధాన వర్తక కేంద్రమైన తగరపువలస కూడలిలో వినియోగదారులను ఆకట్టుకునే విధంగా ఐస్‌క్రీం పార్లర్లు, కేకులు, మాంసాహారం, బిర్యానీలపై ఆఫర్లు విసురుతూ ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలు వీధివీధినా వెలిశాయి. మరోవైపు పూల బొకేలు, మద్యం దుకాణాలు రద్దీగా కనిపించాయి. అరకిలో నుంచి పది కిలోల వరకు కేకులు బేకరీల నుంచి స్టాళ్లకు ప్రత్యక్షమయ్యాయి. ముందుజాగ్రత్తగా పోలీసులు ధ్వని కాలుష్యాన్ని నివారించేలా సౌండ్ బాక్సులకు అనుమతి ఇవ్వలేదు. కొత్త ఏడాది కొత్త నిర్ణయాలు తీసుకోనున్నట్టు పాత అలవాట్లకు స్వస్తి పలుకుతూ పలువురు నిర్ణయాలు తీసుకున్నారు.

సస్యశామలం కావాలి



రైతులు కోటిఆశలతో వేసే పంటలు సస్యశ్యామలం కావాలి. అందుకు నావంతుగా అన్నదాతల వెంటే ఉంటూ సలహాలు ఇస్తుంటాను. రైతు ఆనందంగా ఉంటేనే దేశం ధృడంగా ఉంటుంది.

– **బి.శివకోమలి**, వ్యవసాయాధికారిణి, ఆనందపురం

సేవాభావంతో ముందుకు వెళతాను



నా పరిధిలో నూరుశాతం ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయడమే కాకుండా నా తోటి సిబ్బందితోనూ సేవలు సక్రమంగా అందేలా చూస్తాను. కొత్త ఏడాది సందర్భంగా ప్రజలంతా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి. అప్పుడే విజయావకాశాలు లభిస్తాయి.

– **కె.రమాదేవి**, తహసీల్దార్, పద్మనాభం

క్యాలెండర్ ఆవిష్కరణ



కొమ్మాది: సాయిరాం కాలనీలో ఆదివారం నూతన సంవత్సర క్యాలెండర్‌ను నాలుగో వార్డు టీడీపీ అధ్యక్షుడు మన్యాల సోంబాబు ఆవిష్కరించారు.కాలనీ మాజీ అధ్యక్షుడు గోవిందరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మహాత్మా యూత్ అధ్యక్షుడు గుంటుబోయిన సంజీవ్ యాదవ్, ఎల్. జానకీరాం, వైఎస్సార్ సీపీ నాలుగోవార్డు ప్రధాన కార్యదర్శి గుమ్మడి మధు, వైఎస్ మూర్తి, కాలనీ ప్రెసిడెంట్ యోగేశ్వరరావు పాల్గొన్నారు.

పేదలకు అన్యాయం జరిగితే ఉద్యమమే

భీమునిపట్నం: ఇక్కడి చిన్నబజారు ప్రాంతంలోని విజయ రామగజపతి నగర్‌కు చెందిన ప్రజలకు అన్యాయం జరిగితే చూస్తూ సహించేది లేదని జిల్లా నాగవంశ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బుగత నరసింగరావు స్పష్టం చేశారు. ఆదివారం కాలనీ వాసులతో సమావేశమైన సమస్యలు తెలుసుకున్నారు. ఈ ప్రాంతంలో 140 కుటుంబాలు 50 సంవత్సరాల పై నుంచే నివాసముంటున్నారని చెప్పారు. ఇప్పుడు ఆ స్థలం తమదని కొందరు ఖాళీ చేయాలని ఒత్తిడి తేవడం దుర్మార్గమన్నారు. స్థలంపై వీరికి పూర్తి హక్కు ఉందని ప్రభుత్వం ఇక్కడ సామాజిక భవనం నిర్మించడంతో పాటు చాలా మందికి ఇళ్లపట్టాలు కూడా ఇచ్చిందని గుర్తు చేశారు. వీరి కాలనీ వాసుల తరపున పూర్తి స్థాయిలో న్యాయపోరాటం చేస్తామన్నారు. ఎవరూ ఆందోళన చెంద వద్దని అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నింగిబోతు జగన్నాథరావు మాట్లాడుతూ ఇక్కడి పేద ప్రజలను ఇబ్బందులు పెట్టడం దారుణమన్నారు. జిల్లా కోఆర్డినేటర్ వీర్రాజు, ఇక్కడి నాయకులు అప్పికొండ అప్పలనాయుడు, కనకల అప్పలనాయుడు ఇతర నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నరసింగరావు

రంగవల్లుల శోభ



మధురవాడ: విద్యార్థినుల వేసిన ముగ్గులతో ఆ కళాశాల ప్రాంగణం కళకళలాడింది. మారికవలస గిరిజన గురుకుల ప్రతిభా బాలికల కళాశాలకు సంక్రాంతి ముందే వచ్చిందా అన్నట్టు అనిపించింది. ఇక్కడ విద్యార్థులకు ఆదివారం నూతన సంవత్సరం, విశాఖ ఉత్సవాలు పురస్కరించుకుని రంగవల్లుల పోటీలు నిర్వహించారు. పోటీలను ప్రిన్సిపాల్ విశ్వనాథం పరిశీలించారు.





గోపీనాథరావుకు సత్కారం

భీమునిపట్నం: రెయ్యి వీరాస్వామి సాహితీ పురస్కారాన్ని తెరకలపూడి గోపీనాథరావుకు ప్రదానం చేశారు. నిర్వాహకుడు రాపాక సన్నివిజయ కృష్ణ మాట్లాడుతూ కవిత రచయితలను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు చెప్పారు. దీనికి రాష్ట్ర వ్యాప్తంగా 82 కవితలు వచ్చాయని అందులో యరకలపూడి గోపీనాథరావు కవితను ఎంపిక చేసినట్టు చెప్పారు. రూ. 5వేల నగదుతో సత్కరించారు. సభ్యులు బండి సత్యనారాయణ, చంద్రశేఖర్, డాక్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



గోపీనాథరావును సత్కరిస్తున్న సభ్యులు

జాతీయ నెట్‌బాల్ పోటీలకు రేణుక



భీమునిపట్నం: ఇక్కడ సమీపంలోని కీతిన్‌పేట వద్ద గల సన్‌స్కూల్‌లో 9వ తరగతికి చదవుఉతున్న కొయ్య రేవతి జాతీయ నెట్‌బాల్ పోటీలకు ఎంపికైంది. ఇటీవల జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తాచాటి జాతీయ పోటీలకు అర్హత సాధించింది. ఈమెన పాఠశాల డైరెక్టర్ కైతపల్లి శ్రీనివాసరావు, కోచ్ పి. అరుణ్‌కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.

పద్మశాలి ఆత్మీయ సేవాసంఘం ఏర్పాటు

పీఎంపాలెం: పద్మశాలి సామాజిక వర్గం ఆర్థిక, సామాజిక,రాజకీయంగా అభివృద్ధి సాధించడానికి కృషి చేస్తానని పద్మశాలి ఆత్మీయ సేవాసంఘం నూతన అధ్యక్షుడు కొప్పల వెంకట నాగేశ్వరరావు అన్నారు.ఆదివారం పీఎంపాలెం బాబానగర్‌లో 4,5,వార్డుల పరిధిలో గల పద్మశాలీల సమావేశం జరిగింది. నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ప్రధాన కార్యదర్శిగా బేతా భాస్కరరావు, ఉపాధ్యక్షుడిగా చాట్రాసి వెంకటరావు,ఉపకార్యదర్శిగా బేతా అప్పన్నకుమార్ ,కోశాధికారిగా కాకి ప్రసాదరావులతో కూడిన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ గౌరవ అధ్యక్షుడు కొప్పల రామ్‌కుమార్, పెద్దలు కులపాక సన్యాసిరావు,తెడ్లాపు వెంకటేశ్వర్లు డాక్టర్ బేతా సూర్యప్రకాసరావు,ఆకిన వసంతకుమార్ పాల్గొన్నారు.



పద్మశాలీ సేవాసంఘం సభ్యులు

జూట్ కార్మికులకు మంత్రి సాయం శూన్యం

తగరపువలస: కార్మికుల ఓట్లతో మంత్రి అయిన గంటా శ్రీనివాసరావు నాలుగేళ్లయినా చిట్టివలస జూట్ కార్మికులకు న్యాయం చేయలేకపోయారని లేబర్ యూనియన్ అధ్యక్షుడు పడాల రమణ అన్నారు. ఆదివారం గుజ్జు రాముునాయుడు భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులకు న్యాయం చేయాలని మంత్రిని కలిసిన ప్రతిసారి నెలరోజుల్లో న్యాయం చేస్తామని నాలుగేళ్లు గడిపేశారన్నారు. ఆయన వైఖరి చూస్తుంటే యాజమాన్యానికే కొమ్ముకాసినట్టు అర్థం అవుతుందన్నారు. సమావేశంలో ప్రధానకార్యదర్శి నాగోతు అప్పలరాజు, భీమిలి నియోజకవర్గ అధ్యక్షుడు అల్లు బాబూరావు, ఉపాధ్యక్షుడు చిల్ల అప్పలసూరి, నాయకులు ద్వార కృష్ణ, కొండపు ఈశ్వరరావు, గుజ్జు ఎర్రయ్య, కొసన ఈశ్వరరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పడాల రమణ

మీ రక్షణ మీ చేతుల్లోనే..

- ఆపదలో ఆదుకునే 'స్వచ్ఛంద' హస్తం
- 'వాచ్ మై సేఫ్టీ' యాప్ రూపకల్పన చేసిన శ్రీవిద్య
- స్మార్ట్‌ఫోన్ ఉంటే చాలంటున్న సాఫ్ట్‌వేర్ నిపుణురాలు



సెట్టింగ్స్ పేజీ

ఏయూక్యాంపస్(విశాఖ తూర్పు): ప్రస్తుత కాలంలో ఇంటి నుంచి బయటికి వెళ్లినవారు తిరిగి ఇంటికి వచ్చేవరకు ఆందోళనే. ఏ క్షణం ఎటు నుంచి ప్రమాదం పొంచి ఉంటుందో తెలియదు. అయితే ఆ చింతను ఓ యాప్‌తో తీర్చేయవచ్చు అంటున్నారు సాఫ్ట్‌వేర్ నిపుణురాలు శ్రీవిద్య కిరణ్. ఆపద సంభవించినా మీ వెంట స్మార్ట్‌ఫోన్ ఉంటే చిటికెలో వలంటీర్లను అప్రమత్తం చేసి సహాయం అందేలా రూపొందించాం అని సాక్షికి వివరించారు. ఆ

వివరాలు ఆమె మాటల్లోనే ..

నేను కంప్యూటర్ సైన్స్‌లో బీటెక్ చేశాను. నా భర్త పట్టెం హేమంత్‌కుమార్ విశాఖ వాస్తవ్యులే. ప్రస్తుతం ఆయన ఉద్యోగరీత్యా కెనడాలో ఉంటున్నాం. కొద్దికాలం సాఫ్ట్‌వేర్ జాబ్ చేశాను. నా జ్ఞానాన్ని సమాజానికి ఉపయుక్తంగా మలచాలనుకున్నాను. ఆలోచిస్తే సమాజంలో మహిళలు, యువతుల రక్షణే ప్రధాన సమస్య అని గుర్తించా. దానికి పరిష్కారం చూపాలనుకున్నా. నా ఆలోచనను మా వారికి చెబితే సానుకూలంగా స్పందించారు. అలా వారి సహకారంతో 'వాచ్ మై సేఫ్టీ' యాప్‌ను రూపొందించాను. రెండు వారాల క్రితమే లాంచ్ చేశాం.



యాప్ పనితీరును వివరిస్తున్న శ్రీవిద్య కిరణ్, హేమంత్ కుమార్‌లు..

యాప్ పనితీరు ఇలా..

ఫోన్‌లో 'వాచ్ మై సేఫ్టీ' యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి. ముందుగా ఆపద సమయంలో ఎవరికి సమాచారం అందించాలనుకుంటున్నామో వారి ఫోన్ నంబర్లు యాప్‌లో సేవ్ చేసుకోవాలి. యాప్‌లో మనం నిత్యం ప్రయాణించే మార్గాలను సేవ్ చేసుకునే అవకాశం ఉంది. ఆ పరిధి దాటిన వెంటనే మన సంబంధీకులకు సమాచారం వెళ్లిపోతుంది.

వలంటీర్లు కీలకం

ఆపదలో ఉన్నవారిని ఆదుకునే వారు ఎంతో అవసరం. దూరంగా ఉన్న కుటుంబ సభ్యుల కంటే సమీపంలో సాయం చేసేవారే కావాలి. అందుకే 'అలెర్ట్ వలంటీర్' సౌలభ్యాన్ని ఇందులో పొందుపరిచాం. మూడు కిలోమీటర్ల పరిధిలో ఉండి.. ఈ యాప్‌ను తమ ఫోన్‌లో కలిగి, వలంటీర్లుగా సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నవారికి వెంటనే మన వివరాలు, ఉన్న ప్రదేశం సంక్షిప్త సందేశంగా వెళ్తుంది. పది నిమిషాలలో ఐదు సందేశాలు వారికి వెళతాయి. వీరు యాప్‌ను చూడగానే మనం ఎక్కడ ఉన్నామనేది మ్యాప్ రూపంలో వలంటీర్ల స్క్రీన్‌పై కనిపిస్తుంది. ఒకే సమయంలో దగ్గర్లో ఎక్కువ మంది వలంటీర్లు ఉంటే వారందరూ మాట్లాడుకుంటూ (ఎస్ఎంఎస్)లు బాధితుని వద్దకు చేరుకోవడానికి మ్యాప్ కిందిభాగంలో చాట్ చేసే అవకాశం కల్పిస్తూ చాట్ విండో ఏర్పాటు చేశాం. ప్రతీ రెండు నిమిషాలకు ఆడియో రికార్డ్ అయి వెంటనే వలంటీర్లకు, కుటుంబ సభ్యులకు మన సమాచారాన్ని, సంఘటన తీవ్రతను తెలియజేస్తుంది. చిన్నది, తక్కువ సందేశం కావడంతో సత్వరం వెళ్తుంది.

అలర్ట్ చేస్తుంది

ఇంటి నుంచి వెళ్లిన కుటుంబ సభ్యుల సమాచారాన్ని తెలిపేలా ఇది పనిచేస్తుంది. మనం ఇంటి నుంచి వెళ్లి ఇంటికి చేరుకునే నిర్ణీత సమయాన్ని అందులో నిక్షిప్తం చేయాలి. ఆ సమయానికి రాకపోతే వెంటనే కుటుంబ సభ్యులకు మన సమాచారాన్ని అందిస్తుంది. అంబులెన్స్‌లు వచ్చే సమయం, ఆపదలో ఉన్నవారికి సహాయం అందించడానికి ఈ యాప్‌లో ప్రత్యేక ఫీచర్లు ఉన్నాయి.

పోలీసులైతే సురక్షితం అని..

ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు సంసిద్ధులుగా ఉన్నవారిని వలంటీర్లుగా పరిగణిస్తారు. వారు పోలీసులైతే మరింత భద్రత ఉంటుందనే ఆలోచనతో నా భర్త హేమంత్‌కుమార్ పోలీస్ కమిషనర్ యోగానంద్‌కు యాప్ గురించి వివరించారు.

పోలీసుల ఫోన్‌లో ఈ యాప్ ఉంటే ఆపదలో ఉన్నవారు సహాయం కోరగానే మూడు కిలోమీటర్ల పరిధిలో ఉన్న పోలీస్(వలంటీర్)కు వెంటనే సమాచారం వెళ్తుంది కనుక వారు వెంటనే ఆ ప్రదేశానికి చేరుకుని బాధితులను రక్షించే వీలుంటుందని తెలిపారు. పోలీస్ శాఖ కూడా ఇటువంటి సేవలను వినియోగించే దిశగా అడుగు వేస్తోందంటూ సానుకూలంగా స్పందించారు. దీనిపై పరిశీలిస్తామన్నారు. పోలీస్ శాఖకు ఈ యాప్ ఎంతో ఉపయోగిస్తుంది.



యాప్ మెయిన్ పేజీ

భద్రత కోసం అన్ని కోణాలు స్పృశించాం

ప్రతి ఒక్కరి భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ యాప్ రూపకల్పన చేశాం. దీనిలో అనేక కోణాలను స్పృశిస్తూ ప్రత్యేకంగా తీర్చిదిద్దాం. వ్యక్తి రక్షణకు పూర్తి భరోసా కల్పించే విధంగా యాప్ పనిచేస్తుంది. భవిష్యత్తులో ఈ యాప్‌కు మరిన్ని ఫీచర్లను అనుసంధానించే దిశగా పనిచేస్తున్నాం.

– శ్రీ విద్య కిరణ్, యాప్ రూపకర్త

గూగుల్ నుంచి డౌన్‌లోడ్ చేయవచ్చు

వలంటీర్లుగా పోలీసులు ఉంటే బాగుంటుందని పలువురు సూచించడంతో ఆ దిశగా ప్రయత్నిస్తున్నాం. పోలీసులతో చర్చించాం. వారు కోరిన విధంగా మరింత మెరుగు పరిచేందుకు కూడా మేం సిద్ధంగా ఉన్నాం. అవసరమైన వారు 'వాచ్ మై సేఫ్టీ' (WatchMySafety) యాప్‌ను గూగుల్ ప్లేస్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

– హేమంత్‌కుమార్, సాఫ్ట్‌వేర్ నిపుణుడు

ఫ్లవర్ షోకు పోటెత్తిన జనం

- ముగిసిన ప్రదర్శన

మద్దిలపాలెం(విశాఖ తూర్పు): పరిమళ ఫ్లవర్ షో కు ఆఖరి రోజైన ఆదివారం సందర్శకులు పోటెత్తారు. విశాఖ ఉత్సవ్‌లో భాగంగా వుడా పార్కులోని ఎంజీఎంపార్కులో ఏర్పాటు చేసిన పరిమళ పుష్ప ప్రదర్శన ఆదివారం వరకూ పొడించారు. సెలవు దినం కావడంతో సందర్శకలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు. పుష్పలా గురించి ఏయూ బోటనీ విభాగానికి చెందిన హార్టికల్చర్ అధ్యాపకులు, విద్యార్థులు 18 మంది సందర్శకులకు వివరించారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

డాబాగార్డెన్స్(విశాఖ దక్షిణ): ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ ఎగ్జిక్యూటివ్ డై రెక్టర్ ఎ.రామకృష్ణ తెలిపారు. ఏపీఎస్ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల ద్వితీయ మహాసభ ఆదివారం ద్వారకా బస్‌స్టేషన్ కాంప్లెక్స్ రీజనల్ మేనేజర్ కార్యాలయం ఎదురుగా ఉన్న హైరేజ్ బిల్డింగ్‌లో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకొచ్చారని, సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామన్నారు. ఈపీఎఫ్ సెంట్రల్ బోర్డు ట్రస్టీ ఎం.జగదీశ్వరరావు మాట్లాడుతూ కనీస పింఛన్ రూ.5వేలు చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ సభ్యుడు చెరువు రామకోటయ్య మాట్లాడుతూ ఈఎస్ఐ సౌకర్యం కల్పించేందుకు బోర్డులో చర్చించి తగు నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అసోసియేషన్ ముఖ్య సలహాదారుడు బొడ్డేటి జగత్‌రావు, రీజనల్ అధ్యక్షుడు ఎ.వెంకట్రావు తదితరులు విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఆంజనేయులు, రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు వీవీకే రాయ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరిప్రసాదరావు, అసోసియేషన్ అధ్యక్షుడు అల్లు వెంకటరావు, కార్యదర్శి శ్రీనాధు వెంకటస్వామి, కోశాధికారి ఎం. జగ్గారావు పాల్గొన్నారు.

అసమాన ప్రతిభకు నిదర్శనం శ్రీపాద

- కవిసార్వభౌమునికి నివాళి
- విశాఖ మ్యూజియంలో 57వ వర్ధంతి



శ్రీపాద కృష్ణమూర్తి చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న ప్రముఖ సాహితీవేత్తలు, అధికారులు

విశాఖ కల్చరల్ : శ్రీపాద వారి ప్రతిభ అసమానమని, అనితర సాధ్యమని కొనియాడారు సాహితీవేత్త వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి. కవి సార్వభౌమ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి వర్ధంతి సందర్భంగా విశాఖ మ్యూజియంలో ఆదివారం నిర్వహించిన సంస్మరణ కార్యక్రమంలో ప్రముఖులు పాల్గొన్నారు. శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి చిత్రపటానికి నివాళులర్పించారు. వేదులతో పాటు ప్రజాస్పందన అధ్యక్షుడు సీఎస్‌రావు, మంగు శివ రామప్రసాద్, సర్వేశ్ వర ప్రసాద్ దంపతులు, వెంకటరావు, సహృదయ సాహితీ సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి శేఖరమంత్రి ప్రభాకర్, టి. సూర్యనారాయణ, శ్రీహరి నాగేశ్వరరావు దంపతులు, బులుసు అనంతరాం, బులుసు ప్రసాద్, నరేంద్ర తదితరులు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నైషధంలో వారి చమత్కార రచన గురించి వేదుల ఉటంకించారు. తర్వాత శ్రీపాద నిలువెత్తు విగ్రహాన్ని మ్యూజియం సమీపంలో నెలకొల్పాలని, శ్రీపాద గౌరవ పురస్కారాలను పారదర్శకత కోసం కనుమరుగు కాకుండా నిత్యం ప్రదర్శించాలని కోరారు.

మ్యూజియం క్యూరేటర్ పాత్రుడు మాట్లాడుతూ శ్రీపాద ప్రతిష్టకు తగ్గట్టుగా విశాఖ మ్యూజియంలో అనేక పతకాలు సందర్శకుల కోసం ప్రదర్శిస్తున్నట్టు పేర్కొన్నారు. శ్రీపాద వారి సువర్ణ గండపెండేరం, మణి కిరీటం ప్రభుత్వం గౌరవంగా ప్రదానం చేసిన మహామహోపాధ్యాయ పతకాలు, వారిని మద్రాస్ ప్రభుత్వం గౌరవ ప్రదంగా సత్కరించిన అస్థాన కవి పతకం, కళ్లికోటరాజు వారు కవిసార్వభౌముల కవిత, శతావధాన ప్రక్రియల యందు అసమాన ప్రతిభకు గౌరవసూచకంగా సమర్పించిన బంగారు పతకాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో పలువురు సాహితీవేత్తలు, రచయతలు, అధికారులు పాల్గొన్నారు.

నెమలికి నేర్పిన నడకలివి..

పీఎంపాలెం(భీమిలి): భారతీయ సంస్కృతీ సంప్రదాయానికి ప్రతీకలు కళలు. వాటిని ప్రోత్సహిస్తూ.. సందర్శకులను అలరిస్తూ శిల్పారామం (జాతర)లో నిర్వహిస్తున్న కార్యక్రమాలు అందరినీ మెప్పిస్తున్నాయి. మరోవైపు శిక్షణ పొందుతున్న ఔత్సాహికులను ప్రోత్సహిస్తున్నాయి. వారాంతపు కార్యాక్రమాల్లో భాగంగా ఈ వారం చిన్నారుల కూచిపూడి, నృత్య ప్రదర్శనలు సందర్శకులను అలరించాయి. రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, జీవీఎంసీ సంయుక్తంగా ఆనందలహరి పేరిట ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిద్ధేంద్ర యోగి నృత్య కళాక్షేత్రం, వేదగాయత్రి సంగీత నృత్య కళాక్షేత్రం విద్యార్థుల నాట్యప్రదర్శనలు ఆహూతులను మైమరిపింపజేశాయి. రేవతి , సౌగంధిక, సారా ప్రదర్శించిన త్రినేత్ర , భాషిత, దీపిక యశస్విని ప్రదర్శించిన రామ శబ్ధం నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమాన్ని డైరెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. నృత్యశిక్షకులు ఎస్.హర్ష, కె.శ్రీదేవి పాల్గొన్నారు.



కూచిపూడి నృత్య ప్రదర్శనలో కళాకారులు



బ్రహ్మాంజలి నృత్యాంశంలో బృంద నృత్యం

సాక్షి క్లాసిఫైడ్స్

Education

TUTIONS

■ **SUNRISE ENGG. TUITIONS for BE,** B.Tech All Branches. All Universities. Result Guarantee Teaching. Home Tuitions also Available. Contact: 77025 75106, 0891-6695502. [V- 739]

Services

BUSINESS OFFER



■ **లోకేష్ గోల్డ్ లోన్స్ :-** బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 75055 56666 [V- 1529]

■ **KHR గోల్డ్ (రిజిస్టర్డ్) :-** మీ గోల్డ్ బ్యాంకులో లేదా ప్రైవేటు సంస్థలో తనఖాలో ఉన్నచో, మా డబ్బుతో విడిపించి మార్కెట్ రేటు కంటే ఎక్కువకు కొనబడును. సంప్ర :- 70361 71223/ 0891-2571223. [V- 9732]

■ **బంగారం బ్యాంకులలో & ఏ ఇతర** ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న వస్తువులను విడిపించి కొనబడును. సంప్రదించండి. ✆ 99487 05090, 9160555654. [B-699561]

■ **Gold Netic** బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్ట్‌కూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617701]

PEST CONTROL



■ **Hari Pest Control** చెదలు, బొద్దింకలు, చీమలు, ఎలుకలు, బల్లులు, నల్లులు, కందిరీగలు, అపార్ట్‌మెంట్స్, హోటల్స్, రెస్టారెంట్స్‌కి సర్వీసు ఇవ్వ బడును. PH: 90100 01239, 90002 53382. [V- 617877]

WEIGHT LOSS



■ **5వారాలలో డైట్ లేకుండా 8-10 KG** ల బరువు, చేతులు,తొడలు,పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7386383627. [HA-15092]

XEROX

■ న్యూయర్ స్పెషల్ ఆఫర్ : A3 మరియు A4 జెరాక్స్ మిషన్లు మరియు ప్రింటర్లపై ప్రత్యేక డిస్కౌంట్ ఆఫర్ 31, 1, 2 తేదీలలో మాత్రమే. శ్రీలక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్. ఫోన్ : 98666 81666. [V- 5439]

TOURS & TRAVELS



■ 19 రో॥ చార్‌థామ్ యాత్ర, కేదార్, బద్రి, గంగోత్రి యమునోత్రి, హరిద్వార్, బ్రహ్మకపాలం, ఋషికేష్, ఆగ్రా, మధుర, బృందావన్, ఢిల్లీ, కురుక్షేత్ర, బ్రహ్మ సరోవర్ : రైల్లో యాత్ర తేది 02-05-2018. మనిషి ఒక్కరికి రూ.22,999/- Con : Sreeman Travels, VSP. ✆ 99493 86768, 79898 15744. [V- 688808]

■ 13 రో॥ కాశీ, నేపాల్, ముక్తినాధ్ యాత్ర, లుంబిని, జనక్‌పూర్, పోక్రా, పశుపతినాద్ : రైల్లో యాత్ర తేది 11-03-18, మనిషి ఒక్కరికి రూ.19,999/- Cont : Sreeman Travels, VSP. ✆ 99493 86768, 79898 15744. [V- 688807]

ASTROLOGY



■ శ్రీ కేరళ సాయి జ్యోతిష్యాలయం : పండిట్ శ్రీ రఘు రామ్ శాస్త్రిగారు స్త్రీ/పు॥ల విద్యా ఉద్యోగం, వ్యాపార లాభనష్టాలు మీ ఎటువంటి సమస్యలకైనా 11గం॥ల్లో పరిష్కారం.ఫోన్: 7348950585. [HA'-4036]


Real Estate

■ **M/s. Loyal Associates provide** the services for land related matters liasoning with state, central and PSU & Private sector organization permission land survey & mapping & layout design & constructions. ✆ 77029 70129 [V- 688804]

WANTED LANDS

■ స్థలములు కావలెను. Wanted Lands సంప్ర॥ 7060155247, 8449459755 [G-607]

PLOT FOR SALE



■ శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబా సేవా సంస్థ వారు దత్తత తీసుకొని డెవలప్ చేస్తున్న స్మార్ట్ విలేజ్ గొట్టిపల్లి, ఆనందపురం వద్ద అన్ని డెవలప్‌మెంట్స్‌తో కనస్ట్రక్షన్‌కు అనువైన Vuda అప్రూవ్డ్ Plots (99/17) 100% వరకు బ్యాంకులోన్ సౌకర్యం కలదు. ఫోన్ : 98853 14564. [V- 1526]

■ పెందుర్తి వద్ద అందరికీ అందుబాటు ధరలలో ప్లాట్స్ అమ్మకం కలదు. పంచాయతీ VUDA ప్లాట్స్ కూడా అమ్మకం. ✆ 91602 30227, 78934 14548 [V- 2012]

■ ఉడా & SBI APP. రత్నగిరి హిల్స్ అనకాపల్లి AMAL కాలేజి దగ్గర అ॥ సౌ॥తో Plots అమ్మకం. 166 గ॥ ఇల్లు 30 లక్షలు, 90 గ॥ ఇల్లు 22 లక్షలు & 2 BHK అపార్ట్‌మెంట్ 20 లక్షలు. ఫోన్ : 94417 49359, 83175 60983. [V- 611]

TO-LET COMMERCIAL

■ **1855 sft Commercial Space 2nd Floor** Ramatalkies Main Road Very Near to RTC Complex. IDEAL For Institutes & Offices. Low Rent. Ph : 96529 50571 [V- 6157]

HOUSE FOR SALE



■ **Individual G+1 House in 267 sq.yds,** 2 Road Corner, West Gate, North Entrance, 2 BRTS Roads. 2 Cars Park @ Gopalapatnam, (Vuda) Balaji Gardens (1.80 cr) ✆ 98851 80930 [V- 5440]

FLAT FOR SALE



■ మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో 850 Sft కల్గిన గ్రూప్ హౌస్ సెలార్ E/F ఫ్లాట్ అమ్మకంనకు కలదు (డైరెక్ట్ ఓనర్) లోన్ సదుపాయం కలదు. వుడా కాలనీ, మధురవాడ. ✆ 95331 66754, 98481 40779 [V- 599976]

■ **2 BHK 1025 sft 3rd Floor Flat.** Gitam College Main Road Yandada, Car Parking, Lift. For Sale Cont : 80999 20300. [V- 688813]

■ **3BHK Delux Flat for sale. Ready** to occupied, 1282 Sft, Third Floor, South Facing, Near NRI Hospital, Seethammadhara. ✆ 74160 44424 [V- 617831]

■ **Group House 2 BHK N/F Registerd** New Construction. Rs.23Lakhs Nr. Pinnacle Hospital, Aarilova. 2 Wheel Park Only. Ph : 99669 11795, 75692 45505 [V- 617869]

Wanted

■ రాజమండ్రి, విశాఖపట్నం, రేణిగుంట, గన్నవరం, Hydలలో పనిచేయుటకు సూ॥వైజర్స్, లోడర్స్, లోడింగ్ సూ॥వైజర్స్, హౌస్ కీపర్స్, ట్రాలీ సూ॥వైజర్స్, ఇన్‌చార్జెస్ అర్జెంటుగా కావలెను. జీతం : 12,500 OTతో 18,000/- బోనస్ 2 వేలు రూం+బో॥ఫ్రీ. ఫోన్ : 99894 05910 / 77996 87165. [V- 304]

■ S.C, S.T, B.C, మైనార్టి నిరుద్యోగ అభ్యర్థులకు కంప్యూటర్ హార్డ్‌వేర్, M.S. ఆఫీస్, ఇంగ్లీష్ నేర్పించి ఉద్యోగ అవకాశము కల్పించబడును. శిక్షణ + హాస్టల్ వసతి ఉచితం. సెల్ : 77028 55999, 73827 66511 [V- 6162]

■ ప్రముఖ కంపెనీకి మార్కెటింగ్ మేనేజర్స్‌గా స్త్రీ/పు కావలెను. No టార్గెట్. No ఫీల్డ్ వర్క్, ప్రతి ఒక్కరు అర్హులే. ఫుల్/పార్ట్ టైమ్. మంచి ప్యాకేజి కలదు. ✆ 93940 38914 [V- 1525]

■ గాజువాక, గోపాలపట్నం, జగదాంబలో ప్రముఖ షాపింగ్ మాల్‌లో పనిచేయుటకు యువకులు కావలెను. జీతం : 10,000, వయస్సు :-18 నుండి 37. ✆ 96184 89173, 96034 63555. [V- 302]

■ ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయుటకు కావలెను. నెలకు అధిక సంపాదన. 5 సం॥ అగ్రిమెంటు. R.J. ఎంటర్ ప్రైజస్ -82978 57530 [R-1303]

■ కంప్యూటర్ టైపింగ్ వర్క్ **M.S.Word** లో టైప్ చేయాలి నెలకు అత్యధిక సంపాదన. మీ వద్ద కంప్యూటర్ ఉంటే చాలు srsbpokp@gmail.com ఫోన్: 7416729856. [H-695188]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని క్లీనర్ మృతి



బవిరిశెట్టి సతీష్ మృతదేహం

ఆనందపురం(భీమిలి): మండలంలోని వేములవలసలో ఆదివారం తెల్లవారుజామున గుర్తు తెలియని వాహనం ఢీకొని లారీ క్లీనర్ మృతి చెందినట్టు స్థానిక పోలీసులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. విజయనగరం జిల్లా జొన్నాడ గ్రామం తెలగవీధికి చెందిన బవిరిశెట్టి సతీష్(45) కొంత కాలం నుంచి వేములవలసలో ఉన్న లారీ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీలో క్లీనర్‌గా పనిచేస్తున్నాడు. జొన్నాడ నుంచి వచ్చి విధులకు హాజరవుతుంటాడు. ఈ క్రమంలో ఆదివారం తెల్లవారుజామున విధులు ముగించుకొని ఇంటికి వెళ్లడానికి వేములవలస రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తలకు తీవ్రమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు మృతుని భార్య కల్యాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ ఎన్.గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు.

కోరీ ఆర్గానిక్స్ యాజమాన్యానికి నోటీసులు

పరవాడ(పెందుర్తి): జేఎన్ ఫార్మాసిటీలోని కోరీ ఆర్గానిక్స్ పరిశ్రమలో శనివారం జరిగిన అగ్నిప్రమాదంపై సరైన వివరణ ఇవ్వాలని యాజమాన్యానికి నోటీసులు జారీ చేశామని డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ప్రసాద్ చెప్పారు. యాజమాన్యం నుంచి సరైన సమాచారం రానిపక్షంలో శాఖాపరమైన చర్యలు తీసుకొంటామని ఆయన హెచ్చరించారు. ప్రమాదం జరగడానికి గల కారణాలను తాము విశ్లేషిస్తున్నామని తెలిపారు. ప్రమాదంలో గాయపడిన కార్మికుడు ఆస్పత్రిలో కోలుకొంటున్నాడని ఆయన తెలిపారు.

ఎస్‌ఈజెడ్ ఉద్యోగినిపై అత్యాచారయత్నం?

అగనంపూడి(గాజువాక): ఎస్‌ఈజెడ్‌లోని ఒక యూనిట్‌లో పనిచేస్తున్న ఒక ఉద్యోగినిపై క్యాబ్ డ్రైవర్ అత్యాచారానికి యత్నించినట్లు తెలిసింది. దువ్వాడ ఎస్‌ఈజెడ్‌లోని ఒక యూనిట్‌లో పనిచేస్తున్న ఉద్యోగిని శుక్రవారం సాయంత్రం విధులు ముగించుకుని తిరుగు ప్రయాణమయ్యే క్రమంలో కంపెనీ ఏర్పాటు చేసిన క్యాబ్‌లో పయనమైంది. సాయంత్రం ఆరున్నర గంటల సమయంలో చీకటిగా ఉండడం, నిర్మానుష్యంగా ఉన్న ప్రాంతంలో కారు డ్రైవర్ ఆమెపై అత్యాచారం చేసేందుకు యత్నించినట్లు తెలిసింది. ఈ విషయమై దువ్వాడ పోలీస్ స్టేషన్ ఎస్‌ఐ అప్పలనాయుడుని సంప్రదించగా అటువంటి ఫిర్యాదు ఏదీ తమకు అందలేదని, ఒకవేళ ఫిర్యాదు అందితే చర్యలు తీసుకుంటామని చెప్పారు.

రుషికొండ తీరంలో ముగ్గురిని రక్షించిన లైఫ్‌గార్డులు



మునిగిపోతున్న వారిని రక్షించి ఒడ్డుకు తీసుకొస్తున్న లైఫ్‌గార్డులు

సాగర్‌నగర్(విశాఖ తూర్పు): రుషికొండ తీరంలో స్నానాలు చేస్తూ అలల తాకిడికి సముద్రంలోకి కొట్టుకుపోతున్న ముగ్గురు యువకులను స్థానిక లైఫ్‌గార్డులు రక్షించారు. లైఫ్‌గార్డులు అందించిన సమాచారం మేరకు... పీఎం పాలెంలో ఉన్న నారాయణ విద్యాసంస్థలకు చెందిన పది మంది ఇంటర్ విద్యార్థులు విహార యాత్ర కోసం రుషికొండ తీరానికి ఆదివారం వచ్చారు. వీరంతా చాలాసేపు ఇసుక తిన్నెలపై ఆడుకొని సాయంత్రం సముద్రంలోకి దిగి స్నానాలు చేస్తున్నారు. వీరు కాస్తా సముద్రంలోనికి వెళ్లి స్నానాలు చేస్తుండగా అలల తాకిడికి అశోక్ పాత్రాయిక్, ప్రవీణ్‌రాణా, కుమార్‌లు లోనికి వెళ్లిపోతున్నారు. ఆ సమయంలో ఒడ్డున ఉన్న కొందరు పెద్దగా కేకలు వేయడంతో అక్కడే ఉన్న లైఫ్‌గార్డులు దేవ, జి.రాజేష్, రాజుకుమార్ పరుగులు తీసి వారిని కాపాడి ఒడ్డుకు తీసుకొచ్చారు. అనంతరం మెరైన్ పోలీసులకు అప్పగించారు. అనంతరం వారికి అవగాహన కల్పించి వదిలేశారు.

సాక్షి
విశాఖ సిటీ | సోమవారం | జనవరి | 1 | 2018

Portal Updates:
www.sakshieducation.com
→ PhD Course 2017-18 at Dr. NTRUHS
→ Current Affairs - 2017 EM Video Lectures Available
→ AP & TS Tenth Class, Intermediate Study Material Available

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..vidya@sakshi.com

గోరంతలను కొండంతలుగా చెప్పడమే 'అతిశయోక్తి'



గంగనపల్లె వెంకటరమణ
స్కూల్ అసిస్టెంట్ (తెలుగు),
జెడ్‌పీహెచ్‌ఎస్, పి.వి.జి. పల్లె,
పుల్లంపేట, వైఎస్ఆర్ కడప జిల్లా



అమరావతి

సామర్థ్యం: 3. భాషాంశాలు (పదజాలం)

♦ **కింది పదాలకు అర్థాలు రాసి, వాటిని సొంత వాక్యాల్లో ప్రయోగించండి.**

1. దగ్గర = చేరువలో, సమీపంలో
రాజంపేట పట్టణానికి దగ్గరలో అన్నమాచార్యుల జన్మస్థలం తాళ్లపాక గ్రామం ఉంది.
2. జగజ్జేగీయమానం = ప్రపంచంచే కీర్తింపబడటం
చరిత్రలో అలెగ్జాండర్ జగజ్జేగీయమానంగా వెలుగొందాడు.
3. వైభవోపేతం = వైభవంతో కూడి ఉండటం
జనక మహారాజు తన కుమార్తె సీత వివాహాన్ని వైభవోపేతంగా జరిపించాడు.
4. పునీతం = పవిత్రం
తథాగతుని పాదస్పర్శతో అమరారామం పునీతమైందని బౌద్ధుల విశ్వాసం.
5. ముగ్ధులు = ఆనంద పరవశులు
హారిక అద్భుత నృత్య ప్రదర్శనను చూసిన ప్రేక్షకులు ముగ్ధులయ్యారు.

♦ **కింది పదాలకు పర్యాయ పదాలు రాసి, వాటితో సొంత వాక్యాలు రాయండి.**

1. కీర్తి = యశస్సు, ఖ్యాతి
మన ఆంధ్రప్రదేశ్ కీర్తి పతాకం వినువీధుల్లో రెపరెపలాడాలి.
ఎంతోమంది ఖ్యాతి గడించినవారు ఆంధ్రప్రదేశ్ యశస్సును పెంచారు.
2. కానుక = చందా, కానిక
నేను వినాయక చవితి ఉత్సవాలకు చందా ఇచ్చాను. అలా కానిక ఇవ్వడం నాకెంతో సంతోషాన్నిచ్చింది.
3. గ్రంథం = పుస్తకం, పొత్తం
పుస్తకాలను పువ్వుల్లాగ చూసుకోవాలి. పొత్తములను మురికి చేయరాదు.
4. రాజు = ప్రభువు, నరపతి
విజయనగర ప్రభువు శ్రీకృష్ణదేవరాయలు. ఆ నరపతి కొలువులో అష్టదిగ్గజ కవులు ఉండేవారు.
5. పురం = నగరం, పట్టణం
మేము కడప నగరంలో నివసిస్తున్నాం. మా పట్టణమంటే మాకెంతో ఇష్టం.
6. సందేహం = అనుమానం, సందిగ్ధం
విద్యార్థులకు చదివేటప్పుడు అనుమానాలు వస్తాయి. ఆ సందిగ్ధాలను ఉపాధ్యాయుల ద్వారా నివృత్తి చేసుకోవాలి.

వ్యాకరణాంశాలు

♦ **కింది పదాలను విడదీసి, సంధి పేరు రాయండి.**

1. భయపడు = భయము + పడు –పడ్వాదుల సంధి
2. సందేహపడు = సందేహము + పడు –పడ్వాదుల సంధి
3. ఆనందపడు = ఆనందము + పడు –పడ్వాదుల సంధి
4. సన్నుతి = సత్ + నుతి –అనునాసిక సంధి
5. భంగపడు = భంగము + పడు –పడ్వాదుల సంధి

♦ **కింది ప్రత్యక్ష వాక్యాలను పరోక్ష కథనంలోకి మార్చి రాయండి.**

1. 'నేను నేటి సినిమాలను చూడలేకపోతున్నాను' అని అమ్మతో అన్నాను.
జ. తాను నేటి సినిమాలను చూడలేకపోతున్నానని అమ్మతో అన్నాడు.
2. 'నీకివ్వాల్సింది ఏమీలేదు' అని నాతో అతడన్నాడు.
జ. నాకివ్వాల్సింది ఏమీ లేదని నాతో అతడన్నాడు.

♦ **కింది వాక్యాలను ప్రత్యక్ష కథనంలోకి మార్చి రాయండి.**

1. సుందరకాండ చదవాలని తనకు ఉపాధ్యాయుడు చెప్పాడు.
జ. 'సుందరకాండ చదువు' అని నాకు ఉపాధ్యాయుడు చెప్పాడు.
2. వాళ్ళమ్మ చెప్పింది భానుప్రకాశ్ ఊరికెళ్లాడని.
జ. 'భానుప్రకాశ్ ఊరికెళ్లాడు' అని వాళ్లమ్మ చెప్పింది.
3. ప్రజ్ఞ పద్యాలు బాగా పాడిందని అందరూ అనుకుంటున్నారు.
జ. 'ప్రజ్ఞ పద్యాలు బాగా పాడింది' అని అందరను కుంటున్నారు.

♦ **కింది వాక్యాలలోని అలంకారాలను గుర్తించండి. లక్షణాలను రాయండి.**

1. వాడు తాటిచెట్టంత పొడవు ఉన్నాడు.
2. దేవాలయ గోపురాలు ఆకాశానికంటుతున్నాయి.
3. రంగయ్య పొలంలో బంగారం పండింది.

జ: పై మూడు వాక్యాల్లో అతిశయోక్తి అలంకారం ఉంది.
లక్షణం: విషయాన్ని ఉన్నదాని కంటె ఎక్కువచేసి చెప్పడాన్ని అతిశయోక్తి అంటారు లేదా గోరంతలను కొండంతలుగా చేసి చెప్పడాన్ని అతిశయోక్తి అలంకారం అంటారు.

♦ **కింది పద్యంలోని అలంకారాన్ని గుర్తించండి. లక్షణ సమన్వయం చేయండి.**

కందం: చుక్కలు తలపూవులుగా
అక్కజముగ మేను పెంచి యంబర వీధిన్
వెక్కసమై చూపట్టిన
అక్కోమలి ముదము నొందె ఆత్మస్థితిలోన్

జ. పద్యంలో అతిశయోక్తి అలంకారం ఉంది.
లక్షణం: గోరంతలను కొండంతలుగా చేసి చెప్పడాన్ని అతిశయోక్తి అలంకారం అంటారు.
సమన్వయం: హనుమంతుడు తన శరీరాన్ని పెంచాడు. అప్పుడు ఆకాశంలోని నక్షత్రాలు హనుమంతుని తలలో పూవులుగా కనబడ్డాయని చెప్పడం జరిగింది. ఎంత ఎత్తుకెదిగినా ఆకాశంలోని నక్షత్రాలు తల పూవులుగా ఉండడం అనేది జరగదు. కాబట్టి ఇది అతిశయోక్తి అలంకారం అవుతుంది.

మాతృభావన

ప్రకృతి పదాలు – వికృతి పదాలు

1. రాజ్ఞి – రాణి	2. ఆజ్ఞ – ఆన
3. ఛాయ – చాయ	4. రత్నము – రతనము
5. భక్తి – బత్తి	6. గౌరవము – గారవము
7. బ్రహ్మ – బమ్మ / బొమ్మ	8. పుణ్యము – పున్నెము
9. జ్యోతి – జోతి	10. రాశి – రాసి
11. గృహము – గీము	12. దోషము – దోసము
13. అంబ– అమ్మ	14. భాగ్యము – బాగ్గెము

వ్యుత్పత్త్యర్థాలు

వ్యుత్పత్తి పదం	వ్యుత్పత్తి	అర్థం
1. శివుడు	సాధువుల హృదయంలో శయనించి ఉండేవాడు, మంగళప్రదుడు	ఈశ్వరుడు
2. పతివ్రత	పతిని సేవించడమే వ్రతంగా కలిగినది	సాధ్వి
3. పురంధ్రి	గృహమును ధరించునది	ఇల్లాలు
4. అంగన	శ్రేష్ఠమైన అవయవాలు కలది	స్త్రీ

నానార్థాలు

1. వాసము = ఇల్లు, వస్త్రం
2. సూత్రము = దారం, వ్యాకరణ సూత్రం, నియమం
3. చరణము = పాదం, పద్యపాదం, వేదభాగం, కిరణం
4. హరి = కోతి, ఇంద్రుడు, విష్ణువు
5. రత్నము = మణి, శ్రేష్ఠము, సూదంటు రాయి

♦ **కింది పద్య పాదాల్లోని అలంకారాన్ని గుర్తించండి. దాని లక్షణం రాయండి.**

'అనుచున్ జేవురు మీఱు కన్నుఁగవతో, నాస్పందతోష్ఠంబుతో ఘన హుంకారముతో నటద్భ్రుకుటితో గర్జిల్లు నా భోన్సలేశున్ జూడన్ ...'
అలంకారం: స్వభావోక్తి
లక్షణం: జాతి, గుణ, క్రియాదులను ఉన్నవి ఉన్నట్లుగా వర్ణిస్తే దాన్ని స్వభావోక్తి అలంకారం అంటారు.

♦ **కింది పద్య పదాలకు గురు, లఘువులను గుర్తించి, గణ విభజన చేసి, అవి ఏ పద్యాలకు సంబంధించినవో రాయండి.**

1.

మ	స	జ	స	త	త	గ
U U U	I I U	I U I	I I U	U U I	U U I	U

ఆయేమీ యొకరా ణివాస మునుబు ణ్యావాస మున్‌దెచ్చి నా
పద్యం: శార్దూలాం
గణాలు: మ, స, జ, స, త, త, గ
యతి మైత్రి: 1-13 అక్షరాలు

2.

స	భ	ర	న	మ	య	వ
I I U	U I I	U I U	I I I	U U U	I U U	I U

అనల జ్యోతుల నీపతి వ్రతలఁ బాపాచా రులైడా యుభూ
పద్యం: మత్తేభం
గణాలు: స, భ, ర, న, మ, య, వ
యతి మైత్రి: 1-14 అక్షరాలు

♦ **కింది పదాలను విడదీసి, సంధి పేర్లు రాయండి.**

1. పుణ్యావాసము = పుణ్య + ఆవాసము – సవర్ణదీర్ఘ సంధి
2. మదోన్మాదము = మద + ఉన్మాదము – గుణ సంధి
3. స్నిగ్ధాంబుధ = స్నిగ్ధ + అంబుధ – సవర్ణదీర్ఘ సంధి
4. సరభసోత్సాహం = సరభస + ఉత్సాహం – గుణసంధి
5. గుణౌద్ధత్యం = గుణ + ఔద్ధత్యం – వృద్ధి సంధి
6. రసైక స్థితి = రస + ఏకస్థితి – వృద్ధి సంధి
7. బంధమూడ్చి = బంధము + ఊడ్చి – ఉత్వ సంధి
8. అవ్వారల = ఆ + వారల – త్రిక సంధి
9. భక్తురాలు = భక్త + ఆలు – రుగాగమ సంధి
10. బాలెంతరాలు = బాలెంత + ఆలు – రుగాగమ సంధి
11. గుణవంతురాలు = గుణవంత + ఆలు – రుగాగమ సంధి
12. దేశాల = దేశము + ల – లులనల సంధి
13. పుస్తకాలు = పుస్తకము + లు – లులనల సంధి
14. సమయాన = సమయము + న – లులనల సంధి
15. వాఙ్మయం = వాక్ + మయం – అనునాసిక సంధి
16. రాణ్మహేంద్రవరం = రాట్ + మహేంద్రవరం –అనునాసిక సంధి
17. జగన్నాథుడు = జగత్ + నాథుడు – అనునాసిక సంధి
18. తన్మయము = తత్+ మయము – అనునాసిక సంధి
19. రాణ్మణి = రాట్ + మణి – అనునాసిక సంధి
20. మరున్నందనుడు = మరుత్ + నందనుడు – అనునాసిక సంధి

జానపదుని జాబు

♦ **కింది పదాలను విడదీసి, సంధి పేరు రాయండి.**

1. ఆహాహా = ఆహా + ఆహా – ఆమ్రేడిత సంధి
2. ఏమేమి = ఏమి + ఏమి – ఆమ్రేడిత సంధి
3. అక్కడక్కడ = అక్కడ + అక్కడ – ఆమ్రేడిత సంధి
4. పట్టపగలు = పగలు + పగలు – ఆమ్రేడిత సంధి
5. పూరెమ్మ = పూవు + రెమ్మ – ప్రాతాది సంధి
6. పూఁదోట = పూవు + తోట – ప్రాతాది సంధి
పూ + తోట – సరళాదేశ సంధి
7. మీఁగడ = మీదు + కడ – ప్రాతాది సంధి
మీ + కడ – సరళాదేశ సంధి
8. కెందామరలు = కెంపు + తామరలు – ప్రాతాది సంధి
కెం + తామరలు – సరళాదేశ సంధి
9. ప్రాయిల్లు = ప్రాత + ఇల్లు – ప్రాతాది సంధి
ప్రా + ఇల్లు – యడాగమ సంధి

♦ **కింది సామాన్య వాక్యాలను సంశ్లిష్ట వాక్యాలుగా మార్చి రాయండి.**

1. మహేశ్ పాఠం చదివాడు. మహేశ్ పాఠం అర్థం చేసుకున్నాడు.
జ. మహేశ్ పాఠం చదివి, అర్థం చేసుకున్నాడు.
2. వైద్యుడు ప్రథమ చికిత్స చేస్తాడు. వైద్యుడు మందులు ఇస్తాడు.
జ. వైద్యుడు ప్రథమ చికిత్స చేశాక మందులు ఇస్తాడు.
3. మనస్విని టీవీ చూస్తుంది. మనస్విని నృత్యం చేస్తుంది.
జ. మనస్విని టీవీ చూస్తూ నృత్యం చేస్తుంది.

♦. **కింది సామాన్య వాక్యాలను సంయుక్త వాక్యాలుగా మార్చి రాయండి.**

1. రామకృష్ణారెడ్డి గురువు. వేంకటరమణ శిష్యుడు.
జ. రామ కృష్ణారెడ్డి వేంకటరమణలు గురుశిష్యులు.
2. చందన సంగీతం నేర్చుకుంటుంది. చందన నృత్యం నేర్చుకుంటుంది.
జ. చందన సంగీతం, నృత్యం నేర్చుకుంటుంది.
3. హారికకు పాడటమంటే ఆసక్తి. హారికకు వినడమంటే విరక్తి.
జ. హారికకు పాడటమంటే ఆసక్తి, కానీ వినడమంటే విరక్తి.
4. రాజు బడికి వచ్చాడు. నాయుడు బడికి వచ్చాడు. ప్రసాద్ బడికి వచ్చాడు.
జ. రాజు, నాయుడు, ప్రసాద్‌లు బడికి వచ్చారు.
5. ఆయన కవి. ఆయన గాయకుడు. ఆయన విద్యావేత్త.
జ. ఆయన కవి, గాయకుడు, విద్యావేత్త.

సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?



బొమ్మనబోయిన శ్రీనివాస్
సీనియర్ ఫ్యాకల్టీ

ప్రకృతి వైపరీత్యాలు

డీఎస్సీ సోషల్ స్టడీస్ ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. భారతదేశంలో తరచుగా తుఫానులకు గురయ్యే ప్రాంతాలు ఏవి?
ఎ) తూర్పు, ఈశాన్య ప్రాంతాలు
బి) తూర్పు, ఆగ్నేయ ప్రాంతాలు
సి) పశ్చిమ, నైరుతి ప్రాంతాలు
డి) పశ్చిమ, వాయవ్య ప్రాంతాలు

2. వరదలు ఎక్కువగా సంభవించే మైదాన ప్రాంతాలు ఏవి?
ఎ) గంగా సింధూ మైదానం
బి) దక్కన్ పీఠభూమి మైదాన ప్రాంతం
సి) కృష్ణా- గోదావరి డెల్టా మైదానం
డి) గంగా-బ్రహ్మపుత్ర మైదానం

3. దక్షిణ భారతదేశంలో తీవ్ర కరువుకు గురయ్యే ప్రాంతం ఏది?
ఎ) రాయలసీమ (ఆంధ్రప్రదేశ్)
బి) కొంగునాడు (తమిళనాడు)
సి) దక్షిణ తెలంగాణ
డి) వయనాడు (కేరళ)

4. కింది వాటిలో వేగంగా వచ్చే విపత్తులు కానివి ఏవి?
ఎ) అగ్నిపర్వతాలు పగిలిపోవడం
బి) కొండ చరియలు విరిగిపడటం
సి) వరదలు రావడం
డి) కరువుకాటకాలు సంభవించడం

5. కింది వాటిలో విపత్తుల నిర్వహణ చర్యలకు కు సంబంధించనిది ఏది?
ఎ) విపత్తులు రాకుండా ఆపడం
బి) విపత్తుల ప్రభావాన్ని తగ్గించడం
సి) విపత్తులను ఎదుర్కొనే సంసిద్ధతను ఏర్పరచడం
డి) పైవేవీ కావు

6. 'సునామీ' అనే పదంలో 'సు' అంటే జపాన్ భాషలో అర్థమేమిటి?
ఎ) అల బి) ప్రమాదం
సి) సముద్రం డి) రేవు

7. సునామీకి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
ఎ) సునామీ అలలు తీరాన్ని చేరుతున్నప్పుడు వాటి వేగం, తరంగ దైర్ఘ్యం తగ్గుతుంది
బి) సముద్రంలో భూఫలకల కదలికల వల్ల, అగ్నిపర్వతాల విస్ఫోటనం వల్ల, కొండచరియలు విరిగిపడటం వల్ల సునామీ వస్తుంది
సి) రోజులో ఏ సమయంలోనైనా సునామీ సంభవించవచ్చు
డి) పైవన్నీ సరైనవే

8. తక్కువ వర్షపాతం కురవడం అంటే?
ఎ) సగటు వర్షపాతం కంటే తక్కువగా వర్షం పడటం
బి) సగటు వర్షపాతం కంటే 20-59 శాతం తక్కువగా వర్షం పడటం
సి) సగటు వర్షపాతం కంటే 19 శాతం ఎక్కువ నుంచి 19 శాతం తక్కువ వరకు వర్షపాతం ఉండడం
డి) సగటు వర్షపాతంలో 60 శాతం కంటే తక్కువగా వర్షం పడటం

9. కరువు ప్రభావం వల్ల ఏర్పడే తీవ్ర పరిణామాల్లో కింది వాటిలో లేనిది ఏది?
ఎ) భూగర్భ నీటిమట్టం పడిపోతుంది
బి) ప్రజల వలసలు పెరుగుతాయి
సి) వ్యవసాయ అనుబంధ రంగాల్లోని ప్రజల కొనుగోలు శక్తి పడిపోతుంది
డి) పైవేవీ కావు

10. IWMPను విస్తరించండి.
ఎ) Integrated Watershed Management Programme
బి) Internal Water Management Programme
సి) Integrated Water Maintenance Project
డి) Internal Watershed Management Project

11. 'టెర్రరిజం' (ఉగ్రవాదం) అనే ఆంగ్ల పదం 'Terrorisme' అనే ఏ భాషాపదం నుంచి ఉద్భవించింది?
ఎ) గ్రీక్ బి) ఫ్రెంచ్
సి) లాటిన్ డి) ఇటాలియన్

12. భూకంపం సంభవించే ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
ఎ) భూకంప నాభి
బి) భూకంప అధికేంద్రం
సి) భూకంప ద్రోణి
డి) భూకంప పరివాహం

13. భూకంపాలను నమోదు చేసే కేంద్రాలకు మొదటగా చేరే తరంగాలు ఏవి?
ఎ) P తరంగాలు బి) S తరంగాలు
సి) M తరంగాలు డి) L తరంగాలు

14. కింది వాటిలో 'ర్యాలీ తరంగాలు' ఏవి?
ఎ) P తరంగాలు బి) S తరంగాలు
సి) T తరంగాలు డి) L తరంగాలు

15. భూ ఉపరితలంపై నష్టానికి కారణమవుతున్న భూకంప తరంగాలు ఏవి?
ఎ) ప్రాథమిక తరంగాలు
బి) గౌణ తరంగాలు సి) దీర్ఘ తరంగాలు
డి) చర్యాశీలా తరంగాలు

16. లోతునాభి (Deep Focus) భూకంపాలు అంటే?
ఎ) భూకంప నాభి లోతు 300కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
బి) భూకంప నాభి లోతు 500కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
సి) భూకంప నాభి లోతు 300కి.మీ.- 500కి.మీ. మధ్య ఉండి ఏర్పడే భూకంపాలు
డి) భూకంప అభికేంద్రానికి అతి లోతుగా ఏర్పడే భూకంపాలు

17. కింది వాటిలో భూకంపాలు సంభవించడానికి కారణం కానిది ఏది?
ఎ) హిమ సంపాతాలు
బి) భూపాతాలు
సి) అత్యధిక స్థాయిలో అంతర్భూజల నిక్షేపాలను వినియోగించడం
డి) పైవేవీ కావు

18. అత్యధికంగా భూకంపాలు సంభవించే ప్రాంతాల్లో కింది వాటిలో లేనిది ఏది?
ఎ) అలూషియన్ ద్వీపాలు
బి) కాకసమ్ పర్వతాలు
సి) కురైల్ ద్వీపాలు డి) అక్కైషీ పర్వతాలు

19. కింది వాటిలో అత్యంత తీవ్ర భూకంపం ఏది?
ఎ) కోయనా భూకంపం (మహారాష్ట్ర- 1967)
బి) ఉత్తర కాశీ భూకంపం (ఉత్తరప్రదేశ్- 1991)
సి) లాతూరు భూకంపం (మహారాష్ట్ర- 1993)
డి) భుజ్ భూకంపం(గుజరాత్- 2001)

20. 'ఫూజిటా స్కేలు' ఏ ప్రకృతి విధ్వంసాన్ని వర్గీకరిస్తుంది?
ఎ) భూకంపాలు బి) టొర్నెడొలు
సి) సునామీలు డి) భూపాతాలు

21. జాతీయ విపత్తుల నిర్వహణ దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
ఎ) డిసెంబర్ 28 బి) అక్టోబర్ 29
సి) మే 10 డి) జూన్ 27

22. సాధారణంగా సునామీ సగటు వేగం ఎంత ఉంటుంది?
ఎ) 800 కి.మీ./గం.
బి) 500 కి.మీ./గం.
సి) 1000 కి.మీ./గం.
డి) 200 కి.మీ./గం.

23. ఇంటర్నేషనల్ సునామీ ఇన్ఫర్మేషన్ సెంటర్ ఎక్కడ ఉంది?
ఎ) ఇవా (హవాయి)
బి) హోనోలులు (హవాయి)
సి) పాల్మర్ (అలస్కా) డి) గోవా

24. జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికారిక సంస్థను ఏ సంవత్సరంలో నెలకొల్పారు?
ఎ) 2005 బి) 2006
సి) 2008 డి) 2009

25. జాతీయ విపత్తు స్పందన దళం (National Disaster Response Force) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
ఎ) హైదరాబాద్ బి) చెన్నై
సి) న్యూఢిల్లీ డి) ముంబై

26. కింది వాటిలో విపత్తు నిర్వహణ చర్యల్లో భాగం కాని కార్యక్రమం ఏది?
ఎ) సహాయక చర్యలు చేపట్టడం
బి) నియంత్రణ
సి) పునరావాసం కల్పించడం
డి) ఉపశమన చర్యలు

27. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా ఎవరు వ్యవహరిస్తారు?
ఎ) కేంద్ర హోం మంత్రి
బి) కేంద్ర రక్షణ మంత్రి
సి) కేంద్ర పర్యావరణ విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి
డి) ప్రధానమంత్రి

28. 'డిజాస్టర్' (విపత్తు) అనే ఆంగ్ల పదం 'Dusaster' అనే గ్రీకు పదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
ఎ) ప్రమాదకరమైన పక్షి
బి) దుష్ట రాక్షసి సి) చెడు నక్షత్రం
డి) శాంతి దేవత

29. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 7.0గా నమోదైతే, అది ఎన్ని అణుబాంబుల శక్తితో సమానంగా అంచనా వేస్తారు?
ఎ) 100 బి) 1000
సి) 10 డి) 10,000

30. ఇప్పటివరకు అత్యధిక ప్రాణ నష్టం కలిగించిన తుఫాన్ ఏది?
ఎ) కత్రినా బి) టిప్
సి) భోలా డి) ఐలా

31. భూకంప సముద్ర తరంగం అంటే?
ఎ) భూకంపం బి) సునామీ
సి) టొర్నెడొ డి) భూపాతం

32. 'టొర్నెడొ' అనే ఆంగ్ల పదం 'Tronada' అనే స్పానిష్ భాషాపదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
ఎ) గాలి తుఫాను బి) మెరుపుల వర్షం
సి) భయంకరమైన ఉరుము
డి) ఉరుముల తుఫాను

33. అతి తీవ్రమైన టొర్నెడొల వాయువేగం గంటకు ఎన్ని కిలోమీటర్లు?
ఎ) 100 పైన బి) 200 పైన
సి) 300 పైన డి) 500 పైన

34. కాన్సాస్ (USA) నగరంలోని ఒక పిండి బస్తా ఏ ప్రకృతి విపత్తు వల్ల 177 కి.మీ. దూరంలోని ప్రదేశంలో లభించింది?
ఎ) సునామీ బి) భూపాతం
సి) వరదలు డి) టొర్నెడొ

35. ప్రపంచంలోనే అత్యంత తీవ్రమైన టొర్నెడొలు ఏ దేశంలో సంభవిస్తున్నాయి?
ఎ) యు.ఎస్.ఎ. బి) కెనడా
సి) బంగ్లాదేశ్ డి) న్యూజిలాండ్

36. భూపాతాలకు దారితీసే ప్రధాన కారణాల్లో కింది వాటిలో లేనిది ఏది?
ఎ) భూసహజ ప్రకంపనలు
బి) అటవీ నిర్మూలన
సి) శిలా శైథిల్యం డి) గనుల తవ్వకం

37. 'అంతర్జాతీయ ప్రకృతి వైపరీత్యాల తగ్గింపు దశాబ్దం'గా యూఎన్‌వో ఏ కాలాన్ని ప్రకటించింది?
ఎ) 2000-2010 బి) 1990-2000
సి) 2005-2015 డి) 2010-2020

38. కింది వాటిలో 'కేంద్రీయ ఉద్భేదనం' ద్వారా ఏర్పడిన అగ్నిపర్వతం ఏది?
ఎ) ఎట్నా బి) క్రాకటోవా
సి) కిలిమంజారో డి) హేల్యాకోలా

39. కింది వాటిలో ప్రపంచ మధ్య పర్వత మేఖలలో ఉన్న అగ్నిపర్వతం ఏది?
ఎ) వెసూవియస్ బి) ఫ్యూజియామా
సి) బారెన్ డి) మానాలోవా

40. 'మధ్యధరా సముద్రపు దీపస్తంభం' అని ఏ అగ్నిపర్వతాన్ని పిలుస్తారు?
ఎ) కిలిమంజారో బి) స్ట్రాంబోలి
సి) నార్కొండం డి) ఫ్యూజియామా

41. సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?
ఎ) ఢాకా బి) కొలంబో
సి) ఖాట్మండ్ డి) న్యూఢిల్లీ

42. ప్రపంచ విపత్తు నివేదికను ఎవరు తయారు చేస్తారు?
ఎ) యూఎన్‌వో
బి) ఇంటిగ్రేటెడ్ ప్యానెల్ ఆన్ క్లైమేట్ చేంజ్
సి) ఇంటర్నేషనల్ రెడ్‌క్రాస్ సొసైటీ
డి) ఇంటర్నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఆర్గనైజేషన్

43. విపత్తు నిర్వహణలో అత్యంత ముఖ్యమైన అంశం ఏది?
ఎ) ఉపశమన చర్యలు
బి) విపత్తు హెచ్చరిక సి) పునరావాసం
డి) నష్ట నివారణ చర్యలు

సమాధానాలు

1) బి	2) డి	3) ఎ	4) డి	5) ఎ
6) డి	7) డి	8) బి	9) డి	10) ఎ
11) బి	12) ఎ	13) ఎ	14) డి	15) సి
16) ఎ	17) డి	18) బి	19) డి	20) బి
21) బి	22) ఎ	23) బి	24) ఎ	25) సి
26) బి	27) డి	28) సి	29) ఎ	30) సి
31) బి	32) డి	33) డి	34) డి	35) సి
36) ఎ	37) బి	38) ఎ	39) ఎ	40) బి
41) డి	42) సి	43) బి		

గతంలో వచ్చిన ప్రశ్నలు

1. ఆఫ్రికాలోని 'గుడ్‌హోప్ అగ్రం' వద్ద భూకంపం సంభవించింది. దాని 'S' తరంగాలు కింది వాటిలో ఏ ప్రాంతానికి ముందుగా చేరుతాయి? *(డీఎస్సీ-2012)*
ఎ) బ్రెజిల్ బి) ఈజిప్ట్
సి) ఆస్ట్రేలియా డి) అంటార్కిటికా

2. 2004లో హిందూ మహాసముద్రంలో వచ్చిన చారిత్రాత్మక సునామీ మాగ్నిట్యూడ్ ఎంత? *(డీఎస్సీ-2012)*
ఎ) 6.0 బి) 7.0
సి) 8.0 డి) 9.0

3. ప్రపంచంలో అత్యంత చురుకుగా ఉన్న అగ్నిపర్వతం ఏది? *(టెట్-2017)*
ఎ) మౌంట్ వెసూవియస్
బి) స్ట్రాంబోలి
సి) మౌంట్ కిలిమంజారో
డి) ఫ్యూజియామా

4. మెక్సికో సింధుశాఖలో ఏర్పడే చక్రవాతాలను ఏమంటారు? *(టెట్ - 2014)*
ఎ) టైఫూన్లు బి) హరికేన్లు
సి) సైక్లోన్లు డి) విల్లీ-విల్లీ

5. ద్రవ పదార్థాల ద్వారా ప్రసరించలేని భూకంప తరంగాలు ఏవి? *(డీఎస్సీ-2006)*
ఎ) S తరంగాలు బి) M తరంగాలు
సి) L తరంగాలు డి) P తరంగాలు

సమాధానాలు

1) బి 2) డి 3) బి 4) బి 5) ఎ

భవిష్యం

మేషం: ఉత్సాహం, పట్టుదలతో ముందుకు సాగుతారు. ఆర్థిక విషయాలు సంతృప్తినిస్తాయి. పనులు విజయవంతంగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు అనుకూలం.

వృషభం: సన్నిహితులతో ముఖ్య విషయాలు చర్చిస్తారు. ఆలయాలు సందర్శిస్తారు. పనుల్లో స్వల్ప ఆటంకాలు. వ్యాపారాలు కొద్దిపాటి లాభాలు. ఉద్యోగులకు మార్పులు ఉండవచ్చు.

మిథునం: బంధువుల కలయిక. విందువినోదాలు. పనుల్లో పురోగతి. ఆధ్యాత్మిక చింతన. వాహనయోగం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు ప్రోత్సాహం.



కర్కాటకం: శ్రమకు ఫలితం కాస్త కనిపిస్తుంది. పనుల్లో జాప్యం. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

సింహం: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. వ్యవహారాలలో విజయం. వ్యాపార, ఉద్యోగాలలో ముందడుగు వేస్తారు.

కన్య: అనుకున్న పనుల్లో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు అందుతాయి. ఒక సమాచారం ఊరటనిస్తుంది. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

తుల: రుణాలు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బంధువులతో తగాదాలు. పనులు నెమ్మదిగా సాగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

వృశ్చికం: కుటుంబసమస్యలు. ఆర్థిక ఇబ్బందులు. పనులు నిదానంగా సాగుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు స్వల్పంగా లాభిస్తాయి. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

ధనుస్సు: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పలుకుబడి పెరుగుతుంది. బంధువులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటాయి.

మకరం: శుభకార్యాలకు హాజరవుతారు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు. వృత్తి, వ్యాపారాలు అనుకూలిస్తాయి.

కుంభం: రాబడి కన్నా ఖర్చులు అధికం. పనులు నిదానంగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

మీనం: మిత్రులతో మాటపట్టింపులు. ధన వ్యయం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. చేపట్టిన పనులు నిదానంగా సాగుతాయి. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు

5 నుంచి శ్రీత్యాగరాజ ఆరాధనోత్సవాలు



ప్రచార కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సీఎస్ఎన్ రాజు, జీఆర్‌కె ప్రసాద్ తదితరులు

విశాఖ కల్చరల్: విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ సారథ్యంలో ఈనెల 5వ తేదీ నుంచి త్యాగరాజ ఆరాధనోత్సవాలు ప్రారంభం కానున్నాయని నిర్వాహకులు సీఎస్ఎన్ రాజు, కార్యకదర్శి జీఆర్‌కె ప్రసాద్(రాంబాబు) తెలిపారు. కళాభారతి ఆడిటోరియంలో ఆదివారం దీనికి సంబంధించిన ప్రచార పత్రికను ఆవిష్కరించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ తొలిరోజు కార్యక్రమానికి డాక్టర్ అన్నవరపు రామస్వామి ముఖ్యఅతిథిగా హాజరుకాన్నుట్టు చెప్పారు. సప్తవీణతో సద్గురు త్యాగరాజ విరచిత శ్రీరామవైభవం కార్యక్రమం, నిష్ణాతులైన వీణగురువులు జోగుమంజు, డాక్టర్ టి.పద్మిని, డాక్టర్ ఆర్.మాధురి దేవి రవిశంకర్, డాక్టర్ ఎన్.కృష్ణవేణి, డాక్టర్ బి.కె.డి.ప్రసాద్ హాజరుకానున్నట్టు తెలిపారు. ఈనెల 10వ తేదీ వరకు త్యాగరాజు సంకీర్తనలతో నిర్వరామంగా ఆలపించనున్నట్టు వారు పేర్కొన్నారు.

ఆర్‌సెట్ ఫుల్‌టైమ్ ర్యాంకులు విడుదల

ఏయూక్యాంపస్(విశాఖ తూర్పు): ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పరిశోధనల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఆర్‌సెట్ తొలి దశ ఫలితాలను వెబ్‌సైట్‌లో ఉంచినట్లు సంచాలకులు ఆచార్య కె.రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఫుల్‌టైం పీహెచ్‌డీ, ఎంఫిల్ పరీక్షల ఫలితాలను, ర్యాంకుల జాబితాను వెబ్‌సైట్‌లో ఉంచామని, ఈనెల 10న పార్ట్‌టైం ఫలితాలను సైతం వెబ్‌సైట్‌లో ఉంచడం జరుగుతుందన్నారు. ఈనెల 18 నుంచి 21వ తేదీ వరకు ర్యాంకులు సాధించిన వారు వెబ్‌ఆప్షన్లు ఇవ్వవలసి ఉంటుందన్నారు. దివ్యాంగుల విభాగాలకు జనవరి 20వ తేదీన కౌన్సెలింగ్ జరిపి సీట్లు కేటాయిస్తామన్నారు. తుది ఫలితాలు, సీట్ల కేటాయింపులు జనవరి 27వ తేదీన ప్రకటిస్తామన్నారు. ప్రవేశాలు పొందిన వారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు అందజేసి, ఫీజు చెల్లించడానికి ఫిబ్రవరి 5వ తేదీ నుంచి అనుమతిస్తామన్నారు.

నేడు కురుసుర, టీయూ 142కి సెలవు లేదు

పెదవాల్తేరు(విశాఖతూర్పు): పర్యాటకుల రద్దీ దృష్ట్యా బీచ్‌రోడ్డులో గల కురుసుర జలాంతర్గామి మ్యూజియం, యుద్ధవిమాన మ్యూజియంలోకి సోమవారం కూడా ప్రవేశం ఉంటుందని వుడా అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. వాస్తవానికి సోమవారం సెలవు దినం అయినప్పటికీ ఉదయం 10 నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ రెండు మ్యూజియాలు పనిచేస్తాయని పేర్కొన్నారు.

నగరంలో నేడు

- ఉదయం 8 గంటలకు మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో ఉత్తరాంధ్ర పౌరానిక పద్య నాటక కళాకారుల సంఘం ప్రథమ వార్షికోత్సవం కార్యక్రమం
- సాయంత్రం 6 గంటలకు ద్వారకానగర్ విశాఖ పౌరగ్రంథాలయంలో హర్ష విజ్ఞాన పరిషత్ ఆధ్వర్యంలో డాక్టర్ డి.వి సూర్యారావుకు చర్ల గణపతి శాస్త్రి సాహితీ పురస్కారం ప్రదాన కార్యక్రమం.

విశాఖ బులియన్

గోల్డ్ 24 క్యారట్స్ 10గ్రా.	30,320
గోల్డ్ 22 క్యారట్స్ 10గ్రా.	28,200
వెండి కిలో ధర	39,500

కోడిగుడ్ల ధరలు

రూ.లలో (వందకు)

విశాఖ	360.00
విజయనగరం	364.00
శ్రీకాకుళం	364.00

వెండితెర తెలుగు / హిందీ / ఇంగ్లీష్





2 కంట్రీస్ : **జ్యోతి:** విశాఖపట్నం. ఫోన్: 2788788, 11.00, 2.30, 6.15,9.30, **వీమ్యాక్స్** స్క్రీన్–3,11.00, 2.30, 6.30, 9.30, **శ్రీరామా** : విశాఖపట్నం 2552445, 11.00, 2.45, 6.15, 9.30, **సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్, ముక్తాస్**

ప్రాజెక్ట్ జెడ్ : **లీలామహల్**, విశాఖపట్నం, ఫోన్: 2562 480, 11.00, 2.30, 6.30, 9.15,

ఒక్క క్షణం : **శ్రీలక్ష్మీనరసింహ** స్క్రీన్–2 (104 ఏరియా) ఫోన్: 2558658, 11.00, 2.15, 6.00, 9.00, **కామేశ్వరి** : మద్దిల పాలెం : ఫోన్: 6525600, 11.00, 2.30, 6.15, 9.45, **మ్యాక్స్** స్క్రీన్–1,11.00, 2.30, 6.15, 9.45,

Hello(అఖిల్) : **మెలోడి:** ఫోన్: 10.45, 2.30, 6.15, 10.00, **ఊర్వశి** : కంచరపాలెం, 10.45, 1.45, 5.45, 9.00, **శ్రీవెంకటేశ్వర** : విశాఖపట్నం, ఫోన్: 2565566, 11.00, 2.30, 6.30, 9.30, **సంగం** : విశాఖపట్నం: ఫోన్: 2747150, 11.00, 2.30, 6.15, 9.15,**సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్, ముక్తాస్**

Tiger (zinda Hai) : **శారద** : విశాఖపట్నం, ఫోన్: 2564796, 11.00, 2.30, 6.15 10.00,**రమాదేవి:** విశాఖపట్నం, ఫోన్: 2564796, 11.30, 3.00, 6.45, 10.00, ,**సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్,**

MCA : **శ్రీలక్ష్మీనరసింహ** స్క్రీన్–1 (104 ఏరియా) ఫోన్: 2558658, 10.45, 2.00, 5.35. 8.40,**జగదాంబ** : ఫోన్: 2564796, 11.00, 2.30, 6.15, 10.00, **కిన్నెర** : మద్దిల పాలెం: 6525600, 11.00, 2.30, 6.15,9.45, **మ్యాక్స్** స్క్రీన్–2,11.00, 2.30, 6.15, 9.45, **గోకుల్**, విశాఖపట్నం: 11.00, 2.30, 6.15, 9.30, **శ్రీకన్య** విశాఖపట్నం : 11.00, 2.30, 6.30, 9.30, **చిత్రాలయ ఐనాక్స్, వరుణ్, సీఎంఆర్,**

లచ్చి : **వెంకటేశ్వర** : ఫోన్: 2565566, 11.00, 2.30, 6.15, 9.30,

జవాన్ : **పరమేశ్వరి** : కంచరపాలెం 10.30, 1.45, 5.40, 8.45.

ఉన్నది ఒకటే జిందగీ : **శరత్** విశాఖపట్నం: ఫోన్: 2747151,11.00, 2.30, 6.15, 9.45,

రాజా ది గ్రేట్ : **శ్రీకాంతి** : 11.00, 2.45, 6.15, 9.30.

తిరుమల సమాచారం



- తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ చాలా తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 6 కంపార్ట్‌మెంట్లు మాత్రమే నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం : గదుల వివరాలు:

- ఉచిత గదులు – ఖాళీ లేవు
- రూ.50 గదులు – ఖాళీ లేవు
- రూ.100 గదులు – ఖాళీ లేవు
- రూ.500 గదులు – ఖాళీ లేవు

రద్దీ కారణంగా జనవరి రెండో తేదీ వరకు ప్రత్యేక సేవలు రద్దు చేశారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఢిల్లీ, వాయవ్య భారతదేశం, ఉత్తరప్రదేశ్, బిహార్, ఉత్తర మధ్యప్రదేశ్, ఉత్తర జార్ఖండ్, అస్సాంలలో దట్టమైన పొగమంచు ఆవరించి ఉంటుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు వర్షాలు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా తీరప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉంది. పశ్చిమ హరియాణా, ఉత్తర రాజస్తాన్‌లో చలిగాలులు వీచే అవకాశం ఉంది.

గుంటూరు వాతావరణం

గరిష్టం కనిష్టం

32.2°/14.2°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	23.9	06.4
కోల్‌కతా	27.2	15.3
బెంగళూరు	26.8	16.1
ముంబై	31.7	16.3
చెన్నై	30.5	22.4

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	33.7/20.9	తాడేపల్లిగూడెం	30.8/19.7
గుంటూరు	32.2/14.2	కర్నూలు	30.8/16.8
ఖమ్మం	31.8/11.0	హైదరాబాద్	30.8/12.0
చిత్తూరు	31.5/18.5	రంగారెడ్డి	30.8/12.0
తిరుపతి	31.5/18.5	కడప	30.7/17.5
విజయవాడ	31.5/18.5	విశాఖపట్నం	30.6/21.8
నెల్లూరు	31.4/22.0	నిజామాబాద్	30.5/13.9
మెదక్	31.2/09.7	ఆదిలాబాద్	30.4/05.7
అనంతపురం	31.1/16.2	కాకినాడ	30.0/19.4
మహబూబ్‌నగర్	31.1/15.0	వరంగల్	29.7/13.5
కరీంనగర్	31.0/12.0	నల్లగొండ	29.1/13.6
ఏలూరు	30.8/19.7	శ్రీకాకుళం	27.9/15.5
రాజమండ్రి	30.8/19.7	విజయనగరం	27.9/15.5

బుల్లితెర


www.sakshi.com

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 బతుకు చిత్రం
ఉ.10.30 జనపథం
ఉ.11.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.00 రీజనల్ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 అమ్మోరు తల్లి
ఉ.09.30 ఉలవచారు బిర్యాని
మ.12.00 గ్యాంగ్ లీడర్
మ.03.00 చెప్పవే చిరుగాలి
రా.09.00 తుఫాన్




మూవీస్ నౌ
ఉ.09.45 మినియన్స్
ఉ.11.30 జురాసిక్ పార్క్
మ.01.30 ద జంగిల్ బుక్
మ.03.20 స్పెక్టర్
రా.09.00 ద రివెనెంట్




హెచ్‌బీవో
ఉ.06.00 ట్రేసర్స్
ఉ.07.27 స్టోర్క్స్
ఉ.10.53 సూసైడ్ స్క్వాడ్
సా.06.59 మీట్ ద ఫాకర్స్
రా.09.00 మ్యాన్ ఆఫ్ స్టీల్



స్టార్ మూవీస్
ఉ.06.32 జూమ్
ఉ.08.13 ద క్రూడ్స్
ఉ.11.36 డాక్టర్ స్ట్రేంజ్
మ.01.46 ఫైండింగ్ డోరీ
రా.09.00 ఫ్రోజెన్



మా మూవీస్
ఉ.07.00 ఆనంద్
ఉ.09.00 డాన్
మ.12.00 ఖుషి
సా.06.00 భలే భలే మగాడివోయ్
రా.09.00 మాస్



జీ సినిమా
ఉ.07.30 కొరియర్ బాయ్ కళ్యాణ్
మ.12.02 ఫిర్ హెరా ఫేరీ
మ.03.20 వివాహ్
రా.09.00 బాఘీ
రా.11.49 ఆర్య: ఏక్ దీవానా

సాక్షి సంబరాల్లో అదృష్ట లక్ష్మి

7వ సాక్షి పండుగ సంబరాలు 23 డిసెంబర్ 2017 నుండి 6 జనవరి 2018 వరకు

- 8వ రోజు విజేతగా నిలిచిన లక్ష్మి
- రూ.లక్ష గెలుచుకున్న వరుణ్‌మారుతి వినియోగదారు


లక్కీడ్రా కార్యక్రమంలో పాల్గొన్న ఏసీపీ ప్రభాకర్ తదితరులు

పెదవాల్తేరు(విశాఖ తూర్పు):

సాక్షి మీడియా గ్రూప్ సమర్పణలో జరుగుతున్న సాక్షి ఏడో పండగ సంబరాలు విజేతల ఇంట సంక్రాంతిని ముందే తీసుకువస్తున్నాయి. సంబరాలలో భాగంగా ఆదివారం ద్వారకానగర్‌లోని ఏఎన్‌ఆర్ షాపింగ్‌మాల్‌లో జరిగిన 8వ లక్కీడ్రాకు ముఖ్య అతిథిగా ట్రాఫిక్ ఏసీపీ కె.ప్రభాకర్ హాజరయ్యారు. శనివారం నాటి రూ.లక్ష విజేత సాధుబాబు డ్రా ద్వారా వరుణ్ మారుతి వినియోగదారు డి.ఎస్.లక్ష్మిని రూ.లక్ష విజేతగా ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఏఎన్‌ఆర్ షాపింగ్‌మాల్ అధినేత నారాయణమూర్తి, తిరుపూరు షాపింగ్‌మాల్ (ద్వారకానగర్)అధినేత జనార్ధన్, సాక్షి యాడ్స్ రీజనల్ మేనేజర్ సి.అరుణ్‌కుమార్, డిప్యూటీ మేనేజర్ గోపీకృష్ణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఎంటర్‌టైన్‌మెంట్ పార్ట్‌నర్ వీ టీం అధినేత వీరుమామ యాంకరింగ్‌తో అలరించారు.

కన్సొలేషన్ బహుమతుల విజేతలు

1. రంగ- స్వాతి ప్రమోటర్స్
2. కె.విజయశ్రీ- స్వాతి ప్రమోటర్స్
3. కుసుమ- స్వాతి ప్రమోటర్స్
4. డి.సురేష్‌కుమార్- బనియన్ ట్రీ
5. కె.రామకృష్ణ - లక్కీ షాపింగ్‌మాల్
6. కె.కె.రాజు- సిరి వెంకటేశ్వర డెవలపర్స్

భూమాత రియల్ ఎస్టేట్‌లో నేటి డ్రా

సాక్షి పండగ సంబరాల్లో భాగంగా తొమ్మిదో లక్కీ డ్రా సోమవారం సాయంత్రం 4.30 గంటలకు రామాటాకీస్ సమీపంలోని భూమాత రియల్ ఎస్టేట్ కార్యాలయంలో జరగనుంది.

షాపింగ్ ఫెస్టివల్స్ నిర్వహించాలి



విశాఖ ఉత్సవ్ జరిగిన సమయంలో సాక్షి పండగ సంబరాలు కూడా జరగడం బాగుంది. వచ్చే ఏడాది నుంచి అన్ని వ్యాపార సంస్థలతో కలిసి షాపింగ్ ఫెస్టివల్స్ నిర్వహించాలని జిల్లా యంత్రాగం భావిస్తోంది. తద్వారా విశాఖ అభివృద్ధికి ఆస్కారం ఉంటుంది. సాక్షి పండగ సంబరాలతో నగరంలో సందడి వాతావరణం నెలకొంది.

– కె.ప్రభాకర్, ఏసీపీ (ట్రాఫిక్), విశాఖపట్నం

ఇదే తొలి బహుమతి



సాక్షి పండగ సంబరాలలో రూ.లక్ష విజేతగా నిలవడం థ్రిల్లింగ్‌గా ఉంది. లక్కీ డ్రా ద్వారా బహుమతి రావడం ఇదే తొలిసారి. సాక్షి పండగ సంబరాలతో వినియోగదారులకు బహుమతులు అందజేయడం అనే కాన్సెప్ట్ చాలా బాగుంది. రూ.లక్ష బహుమతి రావడంతో చాలా సంతోషంగా ఉంది.

– సాధుబాబు, ట్యూషన్ టీచర్, శ్రీకాకుళం

సాక్షి సంబరాలతో ముందే పండగ సందడి



సాక్షి పండగ సంబరాలలో భాగస్వామిగా ఉండడం ఎంతో ఆనందంగా ఉంది. వినియోగదారులకు బహుమతులు ఇవడంతో షాపింగ్ చేసేవారికి అదృష్టం వరిస్తుంది. సాక్షి పండగ సంబరాలతో షాపింగ్‌మాల్స్‌లో అప్పుడే పండగ వాతావరణం కనిపిస్తోంది.

– నారాయణమూర్తి, ఏఎన్‌ఆర్ షాపింగ్‌మాల్ అధినేత

తరాలు మారినా తరగని బంధం

మద్దిలపాలెం:


శివాజీపార్కులో వనసమారాధనకు హాజరైన ఐదు తరాలకు చెందిన 185మంది కుటుంబ సభ్యులు

తరాలు మారినా తరగని బంధానికి సాక్షిగా నిలిచిందీ కుటుంబం. ఐదు తరాలకు చెందిన 185 మంది ఒకచోట చేరి సందడి చేశారు. వారి ఆనందాలకు వేదికైంది నగరంలోని శివాజీపార్కు. అల్లిపురంలో నివాసం ఉంటున్న మార్గాన వంశీకులు ఆదివారం వన భోజనాలు ఏర్పాటు చేసుకున్నారు. తాతయ్య, నానమ్మ, అమ్మమ్మ, పెదనాన్న పెద్దమ్మ, చిన్నాన్న, చిన్నమ్మ, మామయ్య, అత్తమ్మ అంటూ పిల్లలు, పెద్దల పిలుపులతో పార్కు మార్మోగిపోయింది. పిల్లల ఆటపాటలతో పండగ ముందే వచ్చింది. ఆ కుటుంబానికి చెందిన ఎం.వి.ఎన్.ఎన్.రామం మాట్లాడుతూ ఏటా కుటుంబసభ్యులం అంతా కలిసి వనసమారాధన చేసుకుంటామన్నారు. గతేడాది 165మంది కాగా ఈ ఏడాది మరో 20మంది వారసులు కలవడంతో ఆ సంఖ్య 185కు చేరిందని చెప్పారు. ఏటా అందరం కలిసే ఈ వనసమారాధన తమకు మరపురాని రోజని చెప్పారు.

నృసింహుని సన్నిధిలో ప్రముఖులు


కప్పస్తంభానికి మొక్కుకుంటున్న రామకృష్ణారావు దంపతులు


కప్పస్తంభానికి మొక్కుకుంటున్న జస్టిస్ విజయలక్ష్మి దంపతులు


ఆశీర్వచనం స్వీకరిస్తున్న బిపిన్ బిహారీ

సింహాచలం (పెందుర్తి):

శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామిని ఆదివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. స్వామిని దర్శించుకున్న వారిలో అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయలక్ష్మి, తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ కె.రామకృష్ణరావు(ఐఏఎస్), భారత ప్రభుత్వ హోమ్ అఫైర్స్ సంయుక్త కార్యదర్శి బిపిన్ బిహారి(ఐఏఎస్) ఉన్నారు. వారంతా కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుని అంతరాలయంలో అష్టోత్తర పూజ నిర్వహించారు. గోదాదేవి సన్నిధిలో కుంకుమార్చన చేశారు. నాలుగు వేదాలతో అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామి ప్రసాదాన్ని అధికారులు అందజేశారు.

సాక్షి పండుగ సంబరాలు 31-12-2017న జరిగిన డ్రా విజేతలు

7వ సాక్షి పండుగ సంబరాలు 23 డిసెంబర్ 2017 నుండి 6 జనవరి 2018 వరకు

స్థలం : ANR షాపింగ్ మాల్, ద్వారకానగర్ (తేది : 31-12-2017)

బహుమతి	కూపన్ నెం.	విజేత పేరు	కొనుగోలు చేసిన షోరూం
మొదటి రూ॥ లక్ష విజేత	005892	D.S. Lakshmi	Varun Motors
కన్సొలేషన్ బహుమతులు			
మొదటి బహుమతి	080644	Ranga	Swathi Promoters (P) Ltd
రెండవ బహుమతి	080659	J. Vijayasree	Swathi Promoters (P) Ltd
మూడవ బహుమతి	080723	Kusuma	Swathi Promoters (P) Ltd
నాల్గవ బహుమతి	036397	D. Suresh Kumar	Banyan Tree Factory
ఐదవ బహుమతి	051142	K. Ramakrishna	Lucky Retail Stores
ఆరవ బహుమతి	008919	K.K. Raju	Siri Venkateswara Developers

డ్రా వివరాలకు సంప్రదించండి : 9912220762

Praja Sankalpa Yaatra

నవ సంకల్పం



నోటమాటరాని రైతులు
'పట్టు' తప్పుతున్న అన్నదాతలు
అప్పుల కుంపటిలో అక్కాచెల్లెమ్మలు
వైద్యానికి దూరమవుతున్న బడుగు జీవులు
పింఛన్ కోసం ఎదురు చూస్తున్న అవ్వాతాతలు..
కరువు నేలపై కంటికి కన్పించే దృశ్యాలు.



కొత్త ఏడాది సరికొత్తగా ఉండాలని..
సమస్యలన్నీ సమసిపోవాలని..
కర్షకుల కష్టాలు తొలగిపోవాలని..
రాజన్న కలలు నెరవేరాలని..
నవ సంకల్పంతో అడుగులేస్తున్న జగనన్నకు జనం బ్రహ్మరథం పట్టారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా మూడో రోజు ఆదివారం జననేతకు తంబళ్లపల్లె నీరాజనం పలికింది.

కొండంత ఓదార్పు



పెద్దమ్మకు ధైర్యం చెబుతున్న జగన్

పెద్ద దిక్కు నువ్వే



అవ్వ సమస్యను ఆలకిస్తూ..

సంతోషాల సెల్ఫీ



జగనన్నతో సెల్ఫీ

అన్న దీవెన



చిన్నారికి నామకరణం చేసి.. చెల్లెమ్మను ఆశీర్వదిస్తూ..



అన్నయ్య దీవెన : చెల్లెమ్మలను ఆప్యాయంగా పలకరిస్తున్న జగనన్న

చిట్టి తల్లికి నామకరణం



చిన్నారికి విజయమ్మ అని నామకరణం చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి



సంఘ మిత్రల సమస్యలు వింటూ..

కొండంత ఆసరా..



అవ్వా.. మీ వెంటే ఉంటా..

జ'గ'నానందం



జగన్‌ను చూసేందుకు మేడలెక్కిన అభిమానులు

ఆరోగ్యంపై ఆరా



కన్నీళ్లు తుడుస్తూ..

భవిష్యత్‌కు భరోసా



రాజన్న బిడ్డను చూసి ఆనందం

ఆప్యాయతకు అండ



కష్టాలు వింటూ ..

విరిసి..మురిసి

పూల బాటలో పాదయాత్ర





అన్నయ్యతో చెల్లెమ్మలు



నిఘా నీడ : డ్రోన్ కెమెరాలతో పరిశీలన



మహా నివాళి: వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించేందుకు వెళుతున్న జగన్‌మోహన్ రెడ్డి

ఓటేయలేదని..



'అయ్యా.. రెండేళ్ల క్రితం నాకు యాక్సిడెంట్ అయ్యి కాలు విరిగింది. ఆస్పత్రికి వెళితే కాలు తీసేసినారు. తిండి కూడా లేకుండా అల్లాడతా ఉండా. పింఛన్ కోసం రెండుసార్లు జన్మభూమిలో కాగితాలిచ్చినా. ఓసారి పేరు కూడా వచ్చింది. కానీ నేను టీడీపీ వాడిని కాదని పింఛన్ ఆపేసినారు' అంటూ తంబళ్లపల్లెలోని రేణిమాకులపల్లెకు చెందిన జబ్బార్ వాపోయాడు. మీరే న్యాయం చేయాలంటూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అభ్యర్థించాడు. రేణిమాకులపల్లెకు చెందిన 48 ఏళ్ల మహబూబ్‌బాషా మాట్లాడుతూ తనకు పుట్టిన కొన్నాళ్లకే రెండు కాళ్లూ పనిచేయడం మానేశాయని, పింఛన్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నట్లు వాపోయాడు. – చిత్తూరు అర్బన్

'పట్టు'తప్పుతున్నాం!



'పక్కనున్న కర్ణాటక రాష్ట్రంలో పట్టు రైతులకు గవర్నమెంటు మంచి ఇన్‌సెంటివ్ ఇస్తా ఉండాది. మన ప్రభుత్వం ఏమీ పట్టించుకోవడం లేదు. రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఏటా ఆరు పంటలు వేస్తా ఉండాం. ఎప్పుడూ రైతు అడిగిన ధర ఇవ్వలేదు. పట్టు గూళ్లు అమ్మితే.. కష్టం కూడా దక్కేదిలేదు. మీరు పెద్ద మనసు చేసుకుని పట్టుగూళ్లకు రూ.వంద ఇన్‌సెంటివ్ ఇస్తే మాబోటి రైతులకు ఎంతో మేలు జరుగుతుంది..' అంటూ ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డిని మదనపల్లె కోళ్లబైలుకు చెందిన అక్కుల్‌రెడ్డి కోరారు. – చిత్తూరు అర్బన్

ప్రశ్నిస్తే అరెస్టులు



'అన్నా.. 18 ఏళ్లుగా వెలుగు పథకంలో పనిచేస్తున్నాం. ఇప్పుడు సంఘమిత్రలుగా ఉన్నాం. ప్రభుత్వం చేపట్టే ప్రతి ఒక్క పనినీ ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం. ప్రతి పల్లెకూ తిరుగుతున్నాం. కానీ మాకిచ్చేది నెలకు రూ.1,250లే. అది కూడా గ్రామ సంఘం నుంచి తీసుకోమంటా ఉండారు. కనీసం ఉద్యోగ భద్రత లేదు. దానిక్కూడా బాధ లేదు. మమ్మల్ని మనుషులుగా గుర్తిస్తేచాలు. మా డిమాండ్లపై ప్రభుత్వాన్ని నిలదీద్దీమన్నా.. ధర్నా చేద్దామనుకున్నా వెంటనే అరెస్టు చేసేస్తా ఉండారు. ఇదేం పద్ధతన్నా' అంటూ తంబళ్లపల్లె మండలం ఎర్రసానిపల్లెకు చెందిన మహిళలు ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. సంఘమిత్ర వ్యవస్థను పటిష్టం చేయాలని, నెలకు రూ.15 వేల వేతనం ఇవ్వాలని కోరారు. – చిత్తూరు అర్బన్

బాబు మోసం



'డ్వాక్రా రుణాల మాఫీ పేరిట సీఎం చంద్రబాబు మహిళా లోకాన్ని మోసం చేశారు. ఇప్పుడు పసుపు కుంకుమ పేరుతో మూడు వేల రూపాయలిచ్చి, అదికూడా అకౌంట్లో నుంచి డ్రా చేసుకోకూడదని ఆంక్షలు పెట్టారు. పావలా వడ్డీ కూడా రద్దు చేయలేదు. వాటిపై రూ.1.5 పైసలు వడ్డీ కడుతున్నాం' అంటూ జల్లావారిపల్లెకు చెందిన గణేష్ మహిళా సంఘ సభ్యురాలు సరస్వతమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాదయాత్రలో పాల్గొన్న మహిళలు జగన్‌మోహన్ రెడ్డికి కష్టాలు తెలియజేశారు. – తంబళ్లపల్లె